మరిన్ని కథనాల
కోసం
యూట్యూబ్‌లో
ప్రసారమవుతున్న
మీ
SREECHAKRA
NewsTVని
వీక్షించవచ్చు.
ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్,

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

విలేకరులు కావలెను

శ్రీచక్ర

ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని
అన్ని జిల్లాలు, తాలుకా, మండలాల్లో శ్రీ చక్ర తెలుగు దినపత్రికలో
SREECHAKRA NewsTV ల్లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను.
జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం..
ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509

సంపుటి 10 | సంచిక 165 | కర్నూలు | శనివారం జూలై 12 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# అత్యధిక జనాభా మనకో అసెట్

మానవ వనరులను వినియోగించుకోవాలి

జనాభా దినోత్సవ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు



అమరావతి,జూలై11(శ్రీచక్ర) : జనాభా నియంత్రణ కాదు.. నిర్వహణ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వెలగపూడిలోని సచివాలయం వద్ద ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. జనాభా అనేది భారం కాకుండా ఆస్తిగా భావించే కాలం వచ్చిందని వ్యాఖ్యానించారు. జనాభా భారం కాదు.. జనమే ఆస్తి.. అదే అతి పెద్ద పెట్టుబడిగా చంద్రబాబు నాయుడు అభివర్ణించారు .. మొదటి సారి ఆంధ్రప్రదేశ్ లో జనాభా దినోత్సవం ఫోకస్ తో జరుగుతోంది.. దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్.. అని గురజాడ అప్పారావు చెప్పారు. దేశమంటే మనుషులు.. కష్టాలు.. సమస్యలు.. పరిష్కారం అన్నీ ఉంటాయి.. గురజాడ స్ఫూర్తితో ముందుకు వెళ్లాలి.. ఇద్దరు పిల్లలు ఉంటే స్థానిక ఎన్నికల్లో పోటీకి అనర్హులు అని నేనే చట్టం తీసుకొచ్చా.. కానీ, ఒక్కోసారి పాలసీలు మార్చుకోవాల్సిన పరిస్థితి వస్తుంది.. ఇప్పుడు జనాభా భారం కాదు.. జనమే ఆస్తి అని చంద్రబాబు అన్నారు. భారతదేశంలో ఎక్కువ జనాభా ఉండటం మనకు పెద్ద వనరని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా యువశక్తి క్షీణించి అభివృద్ధి కూడా తగ్గిపోతోందన్నారు. ఆర్థిక సంస్కరణలు అందిపుచ్చుకున్న తెలుగువారు అగ్రస్థానంలో ఉన్నారని తెలిపారు. దేశమంటే మనుషులు అనే నినాదానికి సార్థకత చేకూరాలని సీఎం అన్నారు. గురజాడ చెప్పిన స్ఫూర్తితో ముందుకెళ్లాలని సూచించారు. ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ మంది ఉంటే స్థానిక సంస్థల్లో పోటీ- చేయడానికి అర్హత లేదని గతంలో నేనే చట్టం తీసుకొచ్చా. జనాభా నియంత్రణ కాదు.. జనాభా నిర్వహణ చేయాలి. దీనిపై సూచనలు ఇవ్వాలని కోరుతున్నామంటే అదీ మార్పు. పరిస్థితులకు అనుగుణంగా పాలసీలు మార్చుకోకపోతే చాలా సమస్యలు వస్తాయి. మంచి పాలసీ ఏవిధంగా తేవాలని ఇక్కడ మనం కూర్చొని ఆలోచిస్తున్నాం. ప్రపంచ జనాభా 500 కోట్లకు చేరిన సందర్భంగా 1985 జులై 11న మొదటిసారి ఐరాస ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించింది. గతంలో జనాభా ఎక్కువ ఉన్న దేశాలను చులకనగా చూసేవాళ్లు. ఇప్పుడు జనాభా ఎక్కువ ఉన్న దేశాలపై ఆధారపడే పరిస్థితి వచ్చింది. జనమే ప్రధాన ఆస్తిగా భావించే రోజులు వచ్చాయి. ప్రత్యుత్పత్తి రేటు- 2.1గా ఉంటే జనాభా పెరుగుదల స్థిరంగా ఉంటు-ంది. మన రాష్ట్రంలో ప్రత్యుత్పత్తి రేటు- 1.8గా ఉంది.. ఇది మెరుగుపడాలని సీఎం అన్నారు. జనాభా తక్కువుంటే అవసరాల నిమిత్తం ఇతర రాష్ట్రాలకి తరలి వెళ్తారు.. జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ స్థానాలు ఉంటాయి.. జనాభా పెరిగితే పార్లమెంట్ స్థానాలు పెరుగుతాయి, అవకాశాలు ఉంటాయి అన్నారు సీఎం చంద్రబాబు.. ఇక, నేనెప్పుడూ మహిళా పక్షపాతిని.. ఆస్తిలో మహిళలకి సమానహక్కు కలిపించి ఎన్టీఆర్ మహిళల పక్షాన నిలబడ్డారు.. జనాభా నిర్వహణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.. త్వరలో జనాభా నిర్వహణపై డ్రాఫ్ట్ పాలసీ తీసుకొస్తామని వెల్లడించారు.. అయితే, మితి మీరిన నియంత్రణ చర్యలు వల్ల చాలా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు చంద్రబాబు.. ఇప్పుడు ఎంత మంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం ఇస్తాం అని చెప్పి 15 వేలు ఇస్తున్నాం అన్నారు.. జనాభా పెరుగుదల కోసం అందరు కృషి చేయాలి.. చైనా జనాభా నియంత్రణ వలన చాలా నష్ట పోయింది.. జనాభా పెరుగుదల కోసం అందరం మాట్లాడాలని సూచించారు. దక్షిణ భారత దేశంలో నియోజక వర్గాల సీట్లు- తగ్గుతాయని ఆందోళన చెందుతున్నాయి.. దానికి కారణం జనాభా నియంత్రణ చర్యలు... ఉమ్మడి కుటు-ంబాలను ప్రోత్సహించే పథకాలు అమలు చేయాలన్నారు సీఎం చంద్రబాబు.. నా తల్లి క-÷-టటె-ల పొయ్యి మీద అన్నం వండి ఇబ్బంది పడింది.. అందుకే నా ఆడపడుచులకు ఉచిత గ్యాస్ సిలిండర్ లు ఇచ్చాను.. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలు స్వయం సమృద్ధి సాధించారు.. శక్తి సామర్థ్యాల్లో మహిళలు తక్కువ కాదు.. జనాభా లో 50 శాతం మహిళలు ఉన్నారు.. మహిళలకు గతంలో కూలీ తక్కువగా ఇచ్చే వారు.. ఆర్టీసీ బస్సులో కండక్టర్లు గా మహిళలకు రిజర్వేషన్లు కల్పించాను అని గుర్తుచేశారు.. ఒకప్పుడు జనాభా నియంత్రణ అన్నాం.. కానీ ఇప్పుడు జనాభా నిర్వహణ అంటు-న్నాం.. తిరిగి ఉమ్మడి కుటుంబాలు రావాలి.. దాని కోసం ప్రత్యేకంగా ప్రోత్సాహకాలు ఇవ్వాలి.. పెద్ద కుటు-ంబాలను ప్రోత్సహించే విధంగా పథకాలు తీసుకువస్తాం.. పాపులేషనే మనకు ఒక పెద్ద ఆస్తి.. జనాభా నే మనకు అతి పెద్ద పెట్టు-బడి.. ఇప్పుడు చాలా దేశాల్లో వయసు మళ్లిన వారే అధికంగా ఉన్నారు.. ఇప్పటి నుంచి భావి తరాల భవిష్యత్ కోసం జనాభా నిర్వహణ కోసం అందరు సహకరించాలి.. మొన్నటి వరకు ఫ్యామిలీ ఎ÷-లానింగ్ కోసం పని చేశాం.. ఇక పాపులేషన్ మేనేజ్‌మెంట్ కోసం పని చేయాలని చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు

## కాకినాడ రంగరాయ కాలేజీలో దారుణం

విద్యార్థినులకు ల్యాబ్ ఉద్యోగుల లైంగిక వేధింపులు

ఫిర్యాదులపై కఠిన చర్యలకు చంద్రబాబు ఆదేశం



అమరావతి,జూలై11((శ్రీచక్ర) కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీలో విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటన కలకలం రేపింది.. బయో కెమిస్ట్రీ ల్యాబ్ అటెండెంట్ కళ్యాణ్ చక్రవర్తి, మైక్రో బయాలజీ టెక్నీషియన్ జిమ్మి రాజు, బయో కెమిస్ట్రీ ఎల్ టీ గోపాలకృష్ణ, పాథాలజీ ఎల్‌టీ ప్రసాద్ తమ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారని విద్యార్థినులు ఫిర్యాదు చేశారు.. మెయిల్ ద్వారా ఒకేసారి 50 మంది విద్యార్థినులు ఫిర్యాదు చేశారు.. అయితే, ఈ ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు.. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాకినాడ జీజీహెచ్‌లో వైద్య విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనపై సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను నివేదిక కోరారు.. దీంతో, సీఎంకు నివేదిక అందించారు వైద్యఆరోగ్య శాఖ అధికారులు. దీనిపై స్పందించిన సీఎం.. నిందితులపై కఠిన చర్యలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.. మెడికల్ కాలేజ్ ఆసుపత్రిలో ల్యాబ్ అటెండెంట్‌గా పనిచేస్తున్న కళ్యాణ్ చక్రవర్తి అనే ఉద్యోగిపై ఈనెల 9వ తేదీన విద్యార్థినిలు ఫిర్యాదు చేశారు.. ఘటనను సీరియస్ గా తీసుకుని.. దీనిపై అదే రోజు కమిటీ- నియవింంచి విచారణ చేపట్టారు అధికారులు.. నిన్న రాత్రి వరకు విద్యార్థినంలతో మాట్లాడి నివేదిక సిద్ధం చేసింది విచారణ కమిటీ-.. చక్రవర్తితో పాటు- మరో ముగ్గురు కూడా వైద్య విద్యార్థినులను వేధించినట్లు- విచారణలో వెల్లడైంది.. నివేదిక ఆధారంగా లైంగిక వేధింపులకు పాల్పడిన సిబ్బందిపై చర్యలకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.. నిందితులపై పోలీసులకు కూడా ఫిర్యాదు చేయనున్నారు అధికారులు..

## హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు

హిందీ నేర్చుకోవడంతో లాభమే తప్ప నష్టం లేదు

హిందీ దివస్ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం పవన్





హైదరాబాద్,జులై 11(శ్రీచక్ర) : విద్య, ఉపాధి, వ్యాపార అవకాశాల కోసం భాషతో సంబంధం లేకుండా ముందుకెళ్తున్న ప్రస్తుత రోజుల్లో హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అలా చేయడం రాబోయే తరాల అభివృద్ధిని అడ్డుకోవడమే అవుతుందన్నారు. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఏర్పాటు-చేసిన రాజ్య భాషా విభాగం గోల్డెన్ జూబ్లీ వేడుకలకు పవన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హిందీ భాషపై ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది.. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం.. బలవంతంగా.. రాష్ట్రాలపై హిందీని రుద్దే ప్రయత్నం చేస్తుందని ఆరోపణలు, విమర్శలు ఉన్నాయి.. అయితే, ఈ తరుణంలో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. హైదరాబాద్‌లో నిర్వహించిన హిందీ దివస్ కార్యక్రమంలో పాల్గొని హిందీ దివస్ శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. హిందీని ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అని వ్యాఖ్యానించారు.. మన దేశం వివిధ సంస్కృతులు ఉంటాయి.. అందరినీ హిందీ ఒక కామన్ భాషగా కలుపుతుందన్నారు.. విదేశస్తులు మన భాష నేర్చుకుంటారు.. మనం హిందీ అంటే ఎందుకు భయపడాలని ప్రశ్నించారు. హిందీ జబర్దస్త్ వస్తువు ఏమీ కాదు.. జర్మనీ, ఇతర భాషలు నేర్చుకుంటున్నాం.. కానీ, హిందీతో రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.. హిందీ మనది అనడంలో సిగ్గు ఎందుకు..? హిందీ నీ ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అన్నారు పవన్ కల్యాణ్.. బెంగాలీ గీతం జాతీయ గీతం అయింది.. అబ్దుల్ కలాం మిస్సైల్ మన్ అయ్యారు.. దక్షిణ భారత దేశస్తుడు చేసిన జెండా భారత జెండా అయింది.. ప్రతీ భాష జీవ భాష.. రాష్ట్ర భాష హిందీ.. రాష్ట్ర భాష హిందీని స్వాగతిస్తున్నారు.. మాతృ భాష మన అమ్మ భాష అయితే.. పెద్దమ్మ భాష హిందీగా అభివర్ణించారు.. హిందీని వ్యతిరేకించడం రాబోయే తరాల అభివృద్ధిని పరిమితం చేయడమే అవుతుందన్నారు పవన్ కల్యాణ్.. ఉర్దూను, పర్షియన్ ను అంగీకరించి.. హిందీని వ్యతిరేకించడం అవివేకం అవుతుందన్నారు.. 31 శాతం సినిమాలు హిందీ లో డబ్ అవుతున్నాయి.. వ్యాపారానికి హిందీ కావాలి.. కానీ, నేర్చుకోవడానికి అభ్యంతరం ఎందుకు? అని నిలదీశారు పవన్ కల్యాణ్.. హిందీలో డబ్ అయిన 31 శాతం సౌత్ ఇండియన్ సినిమాలు ఆదాయం తెచ్చిపెడుతున్నాయి. వ్యాపారానికి హిందీ కావాలి కానీ, నేర్చుకోవడానికి ఎందుకు ఇబ్బంది. హిందీ నేర్చుకోవడమంటే మన ఉనికిని కోల్పోవడం కాదు. అంగీకరించడమంటే ఓడిపోవడం కాదు.. కలిసి ప్రయాణించడం‘ అని పవన్ కల్యాణ్ అన్నారు. వేడుకల్లో భాగంగా దక్షిణ సంవాదం పేరిట నిర్వహించిన కార్యక్రమంలో రాజ్యసభ డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లిక్కర్ స్కామ్ చూస్తే దేశం నివ్వెరపోయేలా ఉంది

బాక్సుల్లో డబ్బులు తరలించిన ఘనులు వారు

సుపరిపాలనలో తొలి అడుగులో మంత్రి పయ్యావుల

అనంతపురం,జులై 11(శ్రీచక్ర) : లిక్కర్ స్కామ్‌కు సంబంధించి సిట్ దర్యాప్తులో చాలా ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. లిక్కర్ స్కామ్‌కు ఐఐటీ ప్రొఫెషనల్స్, ప్రైవేట్ వ్యక్తులను పెట్టుకుని బాక్సులకు బాక్సులు డబ్బులు తరలించారని ఆరోపించారు. లిక్కర్ స్కామ్‌లో వాస్తవాలు తెలిస్తే భారతదేశం నివ్వెరపోయే విధంగా ఉందన్నారు. శుక్రవారం జిల్లాలోని కనేకల్ మండల కేంద్రంలో నిర్వహించిన సుపారిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రానికి



పెట్టుబడులు రాకుండా మెయిల్స్ చేసిన ఉదయ భాస్కర్‌పై కేసులు పెట్టి తీరతామని స్పష్టం చేశారు. ఉదయ భాస్కర్ దాదాపు 200 తప్పుడు మెయిల్స్ పెట్టారని మండిపడ్డారు. బంగారుపాళ్యంలో ట్రాక్టర్ లాక్కొచ్చి మరీ వైసీపీ చేసిన ట్రిక్స్ అన్నీ డ్రోన్ కెమెరాల్లో బయటపడ్డాయన్నారు. బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వెటకారం తగ్గించుకుంటే మంచిదని హితవుపలికారు. బుగ్గన నోటికి వచ్చినట్లు పార్టీలో అస్తిత్వం కోసం మాట్లాడు తున్నారని.. ఇప్పటికైనా బుర్రకథలు ఆపాలన్నారు. దోమల మీద యుద్ధం, గాల్లో యుద్ధం మీరు చేశారని... అందుకే ప్రజలు కాల్చివాత పెట్టారని ఎద్దేవా చేశారు. దొంగ ఈ-మెయిల్స్ పంపిన వారిపై కేసు పెడతామని స్పష్టం చేశారు.

## సోషల్ మీడియా పోస్టులపై కన్ను

తప్పుడు పోస్టులకు శిక్షలు తప్పవు

గంజాయితో పట్టుబడితే సంక్షేమం రద్దు

హోంమంత్రి అనిత హెచ్చరిక

అనకాపల్లి,జులై 11(శ్రీచక్ర) : సోషల్ మీడియాలో అభ్యంతరకర, తప్పుడు పోస్టులు పెడితే, చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. గత జగన్ పాలనలో రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా ఏరులై పారేదని హోంమంత్రి అనిత ఆరోపించారు. గంజాయి కేసుల్లో పట్టుబడితే సంక్షేమ పథకాలు రద్దు చేస్తున్నామని ఉద్ఘాటించారు. గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చుదామని దిశానిర్దేశర చేశారు. పిల్లలు సామాజిక మాధ్యమాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లల నడవడికపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని కోరారు. ఆడ, మగ అని తేడా ఉండకూడదని.. తల్లిదండ్రులు ఇద్దరిని సమానంగా చూడాలని సూచించారు. తాను ఒకప్పుడు టీచర్‌ని అని చెప్పడానికి గర్వంగా ఉంటుందని హోంమంత్రి అనిత ఉద్ఘాటించారు. మా నాన్న నాకు ఇచ్చిన ఆస్తి చదువు అని చెప్పుకొచ్చారు. శుక్రవారం నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌లో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హోం మంత్రి అనిత హాజరయ్యారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులు, విద్యార్థులు భారీగా పాల్గొన్నారు. పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను హోం మంత్రి అనిత సన్మానించారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత ప్రసంగించారు. కనిపించే దేవత అమ్మ.. అమ్మను ప్రతీ ఒక్కరూ గౌరవించాలని సూచించారు. విద్యను మించిన ఆస్తి లేదని ఉద్ఘాటించారు. తమ ప్రభుత్వంలో తల్లిదండ్రులు చాలా



సంతోషంగా ఉన్నారని చెప్పుకొచ్చారు. ఇప్పుడు తమ ప్రభుత్వం లో ప్రైవేట్ పాఠశాలల నుంచి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారని హోంమంత్రి అనిత తెలిపారు. ఒకప్పుడు ప్రైవేట్ స్కూల్‌లో మాత్రమే పేరెంట్ టీచర్స్ మీటింగ్స్ జరిగేవని వెల్లడించారు. ఇప్పుడు ఏపీ వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో పేరెంట్ టీచర్స్ మీటింగ్స్ జరుగుతున్నాయని తెలిపారు. విద్యకు ఎన్డీఏ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మధ్యాహ్న భోజన పథకం, హాస్టల్స్‌లో సన్నబియ్యం ఉపయోగిస్తున్నామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

## ప్రజల్లో చైతన్యం తేవడంలో మీడియాకీలకం

యోగాంధ్ర విజయవంతం నేపథ్యంలో కలెక్టర్

విజయవాడ,జులై 11(శ్రీచక్ర) :రాష్ట్ర నవ్య రాజధాని అమరావతికి గేట్ వే అయిన విజయవాడను సిటీ- ఆఫ్ విక్టరీగా తీర్చిదిద్దేందుకు, ఎన్‌టీఆర్ జిల్లా సమగ్రాభివృద్ధిలో మీడియా పాత్ర కీలకమని, యోగాంధ్ర వంటి వివిధ అంశాలపై ప్రజల్లో చైతన్యం తేవడంలో మీడియా చేస్తున్న కృషి అనిర్వచనీయమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. యోగాంధ్ర విజయవంతం నేపథ్యంలో శుక్రవారం నగరంలోని గురునానక్ కాలనీ శుభలగ్నం వేదికలో జరిగిన మీడియా ప్రతినిధుల ఆత్మీయ సమావేశంలో కలెక్టర్ లక్ష్మిశ పాల్గొని మాట్లాడారు. ఆరోగ్య ఆంధ్ర.. స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధన దిశగా గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతతో రాష్ట్ర ప్రభుత్వం ఆవిష్కరించిన యోగాంధ్ర విజయవంతానికి మీడియా విశేష కృషిచేసిందని.. వైబ్రెంట్ విజయవాడతో పాటు- జిల్లా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధించేందుకు ఇదేవిధమైన చేయూత నందించాలని పేర్కొన్నారు. మీడియా వార్తలు, కథనాలతో ప్రజల్లో యోగా ఔన్నత్యంపై మంచి అవగాహన ఏర్పడిందని, యోగాంధ్ర కార్యక్రమ రూపకల్పన ఉద్దేశాలు, లక్ష్యాలు ప్రజలకు చేరువచేసేందుకు దోహదం చేశాయన్నారు. జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి అపార అవకాశాలున్న నేపథ్యంలో కొత్త టూరిజం సర్క్యూట్లపై దృష్టిపెడుతున్నామని, -టె-ంపుల్ టూరిజం, ఎకో టూరిజం అభివృద్ధికి దార్శనిక ప్రణాళికలు రూపొందించామని వివరించారు. మూలపాడు పార్క్- జీవవైవిధ్య పార్కు, బుద్ధిస్ట్ సర్క్యూట్, కొండపల్లి బొమ్మల ఎక్స్‌పీరియన్స్ సెంటర్ తదితరాలకు కృషిచేస్తున్నట్లు- వివరించారు.

# సంపాదకీయం

## మానవ వనరుల వినియోగంలో వైఫల్యం !

జనాభా పెరుగుదల అన్నది అభివృద్ధికి సూచిక కానేకాదు. జనాభా వల్ల వనరులు తగ్గుతాయి. ఆర్థిక భారం పడుతుంది. భారత్ లాంటి ప్రజాస్వామ్య దేశంలో జనాభా వల్ల ఖజానాపై అత్యధిక భారం పడుతుంది. ఎందుకంటే వీరందరికి పెన్షన్లు ఇవ్వాలి. కిలోరూపాయి బియ్యం పథకం అమలు చేయాలి. ఇంట్లో ఎందరు ఉంటే అంతమందికి బియ్యం ఇవ్వాలి. ఎందరుంటే అంతమందికి పెన్షన్లు ఇవ్వాలి. వీరుమాత్రం దర్జాగా ప్రభుత్వ పథకాలతో కాలక్షేపం చేస్తూ బలాదూర్‌గా తిరుగుతున్నారు. ఇప్పటికే ఏ రంగంలోనయినా కూలీల కొరత తీవ్రంగా ఉంది. జనాభా ఉన్నాకూలీలు దొరకని దేశం ఒక్క భారత్ మాత్రమే అయివుంటుంది. జనాభాను ఉపయోగించి వస్తూత్పత్తి చేసి, ఎగుమతులు చేయడం ద్వారా పటిష్ట ఆర్థిక విధానాలు అమలు చేసే ప్రణాళికలు భారత దేశంలోని ప్రభుత్వాల వద్ద లేవు. చైనాలాంటి దేశాలు అధిక జనాభాను కూడా ఆర్థిక ఉత్పత్తికి కేంద్రాలుగా ఉపయోగించుకుంటున్నాయి. ప్రజలందరికి పని కల్పించి, వారితో వస్తూత్పత్తిని ప్రోత్సహిస్తున్నారు. దాంతో విదేశాలకు ఎగుమతులు పెంచి ఆర్థికంగా బలపడుతున్నారు. కానీ భారత్‌లో అది సాధ్యం కావడం లేదు. ఇప్పటికే వ్యవసాయానికి కూలీలు దొరకడం లేదు. పనులు చేసేందుకు ఎవ్వరూ ముందుకురావడంలేదు. పనిచేయకున్నా పస్తులుండే పరిస్థితులు లేవు. ఎందుకంటే ప్రభుత్వం ఏదోరకంగా ఏదో ఒక పథకంతో ఆదుకుంటోంది. లేదా రాజకీయ పార్టీల జెండాలు మోస్తే వారే మందు, బిర్యానీలు సరఫరా చేస్తుంటారు. ఇలా మానవవనరులను వృధా చేసుకుంటున్న ఏకైక దేశం భారత్ మాత్రమేనని చెప్పడంలో వెనకాడాల్సిన పనిలేదు. దీనికంతటికీ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే కారణం. ఉచిత పథకాలతో ప్రజలను సోమరులుగా తయారు చేస్తున్నారు. అందువల్ల వారు పనిచయడానికి ఇష్టపడడం లేదు. ప్రభుత్వ పథకాలు ఏవేవి వస్తున్నాయో లెక్కలు కట్టి మరీ రాబట్టు కుంటున్నారు. దీంతో వారు కాయకష్టం చేయడానికి ఇష్టపడడం లేదు. భారతదేశంలో 140 కోట్ల జనాభా ఉన్నా ప్రతిరంగంలోనూ కార్మికుల కొరత ఉంది. అందరూ వైట్ కాలర్జాబ్‌లే చేయాలనుకుంటున్నారు. స్వయం ఉపాధి రంగాలపై శ్రద్ధ చూపడం లేదు. ఆయా రంగాలకు రుణాలు ఇచ్చి ప్రోత్సహించేలా ప్రభుత్వ విధానాలు ఉండడం లేదు. ఉదాహరణకు కోళ్ల పెంపకానికి డిమాండ్ ఉంది. అలాగే పాడిపరిశ్రమకునిత్యం డిమాండ్ ఉంది. గొర్రెలు, చేపల పెంపకానికి కూడా డిమాండం ఉంది. ఈ రంగాల్లో స్వయం సమృద్ధితో ఉపాధి పొందవచ్చు. కానీ యువత అందుకు సిద్దంగా లేదు. ఈ క్రమంలో జనాభా పెరగాలని రష్యా లాంటి దేశాలు ఆరాటపడు తున్నాయి. భారత్ లాంటి దేశాలు వద్దు బాబోయం అంటున్నాయి. కొన్ని దేశాలు ఇప్పటికే అధిక జనాభాతో సతమతమవుతూ..జనాభా నియంత్రణ చర్యలు పాటిస్తున్నాయి. మరికొన్ని దేశాలు జనాభా పెరుగుదలకు ప్రోత్సాహకాలు ఇస్తున్నాయి. గతంలో జనాభా నియంత్రణను కఠినంగా అమలు చేసిన దేశాలు కూడా ఇప్పుడు ఆ నిబంధనను సడలిస్తున్నాయి. భారతదేశంలోని కొన్ని రాష్ట్రాల పరిస్థితులు కూడా ఇలాగే ఉన్నాయి. జనాభా పెరగాలని ఎపి సిఎం చంద్రబాబు లాంటి వారు కోరుకుంటున్నారు. యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాలు ఇప్పటికీ జనాభా నియంత్రణకు ప్రాధాన్యమిస్తుండగా, దక్షిణాదికి చెందిన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక, తెలంగాణ వంటి రాష్ట్రాలు జనాభా పెరుగుదలను ప్రోత్సహించే దిశలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో జనాభా అనేది ప్రధాన సమస్య కాదని, ప్రభుత్వాల వద్ద సరైన ప్రణాళికలు లేకపోవడమే అసలు కారణమని తెలుస్తున్నది. జనాభా పెరగాలంటున్న చంద్రబాబు లాంటి వారివద్ద సరైన ప్రణాళికలు లేవు. ఉన్న జనాభాను ఎలా వినియోగిం చుకోవాలో తెలియదు. ఇప్పటికే ఖజానా భారంగా మారినా ఊరూరా పెన్షన్ల పంపిణీని జాతరలా కొనసాగి స్తున్నారు. ఇదంతా కేవలం రాజకీయ ప్రయోజనాలు ఆశించి చేస్తున్నదే తప్ప మరోటి కాదు. సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకొని, సరైన ప్రణాళికలతో జనాభాను వినియోగించుకుంటే దేశంలో అద్భుత ఫలితాలు సాధించవచ్చు. వస్తూత్పత్తని పెంచవచ్చు. వ్యవసాయక దేశమైన భారత్‌లో తిండిగింజలను పండించవచ్చు. వనరులను ఉపయోగించుకుని వ్యవసాయంలో ఆర్థిక విప్లవం తీసుకుని రావచ్చు. కానీ ఇలా ఆలోచన చేసే నేతలు దేశంలో లేరు. 140 కోట్ల జనాభాతో ప్రపంచంలో భారతదేశం మొదటి స్థానంలో ఉండగా, చైనా రెండో స్థానంలో ఉన్నది. జనాభా పెరుగుదల సమస్యలు దేశాల ఆర్థిక, సామాజిక, పర్యావరణంపై ఆధారపడి ఉంటాయి. సరైన ప్రణాళిక లేనప్పుడు జనాభా పెరుగుదల ఒత్తిడిని సృష్టిస్తుంది. వనరులను దెబ్బతీస్తుంది. పర్యావరణ విధ్వంసానికి కారణం అవుతుంది. అయితే సమర్థవంత మైన విధానాలతో ఈ సవాళ్లను అధిగమించవచ్చు. జనాభాను ఉపయోగించుకోవడం అన్నది నేతల సమర్థతకు పరీక్ష లాంటిది. అధిక జనాభా ఉన్నా కొన్ని దేశాలు సరైన ప్రణాళికలతో అభివృద్ధిపథంలో దూసుకు పోతున్నాయి. అందుకు చైనా మన కళ్లముందు కనిపిస్తున్న ఉదాహరణ. అధిక జనసాంద్రత ఉన్నప్పటికీ సింగపూర్ సమర్థవంతమైన ప్రణాళిక ద్వారా ఆర్థిక, సామాజిక అభివృద్ధిని సాధించింది. ప్రపంచంలో జనసాంద్రత పరంగా సింగపూర్ మూడో స్థానంలో ఉంది. ఈ దేశ వైశాల్యం 719.9 చదరపు కిలోమీటర్లు కాగా, చదరపు కిలోమీటర్‌కు 8,595 మంది నివసిస్తున్నారు. అధిక ఆర్థిక వృద్ధి, అత్యుత్తమ గృహనిర్మాణం, ఆరోగ్య సేవలతో ప్రపంచంలోనే ఈ దేశం అగ్రగామిగా ఉంది. జనసాంద్రత పరంగా చైనా ప్రపంచవ్యాప్తంగా 83వ స్థానంలో ఉంది. 1980 నుంచి 2015 వరకు చైనా వన్ చైల్డ్ పాలసీని అమలు చేసి, దాదాపు 40 కోట్ల జనాభాను నియంత్రించింది. ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చిన ఆ దేశం జనాభా వనరులను సమర్థవంతం గా ఉపయోగించింది. ఫలితంగా చైనా రెండో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగింది. ప్రపంచంలోని ఇతర దేశాలతో పోల్చుకుంటే భారతదేశంలో 35 ఏళ్లలోపు యువ జనాభా 65 శాతం ఉంది. ఈ జనాభాను పనివిధానంలోకి మారిస్తే అద్భుతాలు సాధించవచ్చు.

# సంపద కన్నా సంస్కారం గొప్పది

**డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తితిదే**
**ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు**





పాణ్యం, జూలై 11 (శ్రీచక్ర): సంపద కన్నా సంస్కారం గొప్పదని, సంస్కారము సంపద నందిస్తుందని, సంపద సంస్కారాన్నందించదని, నేటి యువత సంపదను వరించి, సంస్కారమును వదలిపెడుతున్నారని, సంస్కారం కొరవడినచో సంపదయే ఆపదకు కారణమవుతుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో పాణ్యం మండలం, తమ్మరాజు పల్లి గ్రామంలోని శ్రీ రామేశ్వరస్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు గోపూజ మరియు కుంకుమార్చనలతో ఘనంగా ముగిశాయి. గుంటూరు జిల్లా, నంబూరు శ్రీ కాళీవనాశ్రమం పురాణ ప్రబోధకులు శ్రీనివాస రామానుజదాసు చేసిన శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై చేసిన ప్రవచనాలు భక్తులను మంత్ర ముగ్దులను చేశాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బత్తుల విజయలక్ష్మి శేషారెడ్డి, ఎం.పి.టి.సి. ముచ్చు వెంకటేశ్వర్లు, కాకర్ల మధు, బత్తుల పార్థసారథి, విశ్రాంత ఆర్.ఐ. వెంకటరామిరెడ్డి, దుబాయి శ్రీను, మల్లెల వెంకటసుబ్బయ్య, శ్రీ రామేశ్వరస్వామి భజన బృందంతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మారుతీ ఫ్యాక్టరీలో ఉద్యోగుల తొలగింపు అక్రమం

**-ప్రభుత్వ నిబంధనలు బేఖాతరు**
**-స్థానిక ఉద్యోగులను తొలగించడమే యాజమాన్య ధ్యేయం**
**-మారుతి ఇస్పాత్ ఎనర్జీ ఫ్యాక్టరీ ముందు ఉద్యోగుల ధర్నా**
**-సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు**







మంత్రాలయం , జూలై 11, (శ్రీచక్ర) : మంత్రాలయం మండల పరిధిలోని మాధవరం గ్రామం సమీపాన ఉన్న మారుతి ఇస్పాత్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ఎనిమిది మంది ఉద్యోగులను తొలగించడం అక్రమమని, రాజశేఖర్, టిప్పు సుల్తాన్, ప్రభాకర్, గౌస్, హనుమయ్య స్వామి, ఫరీద్, వినోద్ తదితరులు పేర్కొన్నారు. శుక్రవారం మారుతి ఫ్యాక్టరీ ముందు తొలగించబడిన ఉద్యోగులతో పాటు వారికి మద్దతుగా సుమారు 100 మంది కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2008లో ఫ్యాక్టరీ స్థాపించేటప్పుడు స్థానికులకు 75 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని ,ప్రభుత్వ నిబంధనలు కూడా ఉన్నాయని తెలిపారు. ఫ్యాక్టరీ యాజమాన్యం మాత్రం అవేవీ పట్టించుకోకుండా దూర ప్రాంతాల నుంచి వేరే రాష్ట్రాల నుంచి ఉద్యోగస్తులను తీసుకుంటుందని ఆరోపించారు. ఫ్యాక్టరీ స్థాపించేటప్పుడు చుట్టుపక్కల గ్రామాల పొలాలను తీసుకున్నారు . చుట్టుపక్కల ఉన్న పంట పొలాల రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని, ఏదో కొంతమందికి మాత్రమే తూతూ మంత్రంగా చెల్లిస్తున్నారని చుట్టుపక్కల రైతులు మండిపడుతున్నారు. ఆయా గ్రామ ప్రజలకు ఫ్యాక్టరీల్లో ఉద్యోగం కల్పిస్తామని నమ్మబలికారు. ఇప్పుడు మాత్రం అవేవీ పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. అలాగే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఫ్యాక్టరీ యాజమాన్యం తరపున విద్యా, వైద్యం,తాగునీరు, విద్యుత్ వంటి ప్రాథమిక సౌకర్యాలు కల్పిస్తామని నిబంధనలో తెలిపారు. కానీ అవేవీ కల్పించడం లేదని ఆయా గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉద్యోగాలు నుంచి తమను తొలగిస్తే కుటుంబాలు రోడ్డున పడతాయని ఆత్మహత్యలే శరణమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీలో జీతాలు కూడా పనికి తగ్గ వేతనం చెల్లించడం లేదని వాపోయారు. తమకు న్యాయం జరగకపోతే మరిన్ని పోరాటాలు చేస్తామని ఉద్యోగులు యాజమాన్యాన్ని హెచ్చరించారు. సమాచారం అందుకున్న మాధవరం ఎస్సై విజయ్ కుమార్, మంత్రాలయం ఎస్సై శివాంజులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యంతో చర్చలు జరిపి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. స్థానిక నాయకులతో తొలగించిన ఉద్యోగులపై వత్తిడి తెచ్చి మీ సమస్యను పరిష్కరిస్తామని ఫ్యాక్టరీ యాజమాన్యం నాయకులతో ఒత్తిడి తెచ్చినట్లు తెలుస్తుంది. గతంలో కూడా ఫ్యాక్టరీ స్థాపించేటప్పుడు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు స్పష్టమైన హామీలు ఇచ్చిన ఇంతవరకు ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా ఫ్యాక్టరీల్లో ప్రతిసారి ఏదో ఒక రూపంలో సమస్యలు తలెత్తినప్పుడు నాయకులు చోక్యంతో సద్దుమణుకుతోంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఫ్యాక్టరీ యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని చుట్టుప్రక్కల గ్రామస్తులు కోరుతున్నారు.

# మంత్రి, ఎంపీలను కలిసిన కమిషనర్





కర్నూలు, జూలై11(శ్రీచక్ర):నగరపాలకసంస్థనూతనకమిషనర్‌గా నియమి తులైన పి.విశ్వనాథ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యంఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, ఎంపీ బస్తిపాటి నాగరాజులను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం నగర అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

# ప్రపంచ జనాభా దినోత్సవం, అవగాహన ర్యాలీ.సే నో టు టీనేజ్ ప్రెగ్నెన్సీస్




వరదయ్యపాలెం,జూలై11(శ్రీచక్ర)"ప్రపంచ జనాభా దినోత్సవం" సందర్భముగా స్థానిక ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ద్వైత ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమములో డాక్టర్ ద్వైత మాట్లాడుతూ ప్రతి సంవత్సరంజూన్11 వ తేదీన "ప్రపంచ జనాభా దినోత్సవం" జరుపుకొంటున్నామ నిఅందులోభా గంగాఈ సంవత్సరం"ప్రణాలికా బద్ధమైనమాతృత్వం కోసంగర్భధారణల మధ్య ఆరోగ్యకరమైన సమయం మరియుఅంతరం"అనునినాదంతోఅవగాహన కార్యక్రమాలు జిల్లా అంతటా నిర్వహిస్తునట్లు తెలిపారు. దంపతులు బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం పాటించాలని కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్లు,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు తాత్కాలిక గర్భనిరోధక పద్ధతులు (కండోమ్,గర్భనిరోధక మాత్రలు,మధ్యంతర ఐయుడి, ప్రసవానంతర ఐయుడి, అంతర ఇంజక్షన్)మరియు సరియైన వివాహ వయస్సు (అమ్మాయికి 21మరియు అబ్బాయికి 25 సంవత్సరములు) మరియు యుక్త వయస్సు లో గర్భధారణవలన కలిగే అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని,దీని వలన రక్తహీనత,మాతా శిశు మరణాలను నివారించవచ్చునని తెలిపారు. బాల్య వివాహాలను నివారించాలని జనాభా స్థిరీకరణ లో మగ వారి పాత్ర ముఖ్యమని కుటుంబ సంక్షేమం,సమాజ సంక్షేమంగా, భావించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి నర్సు శాంతి,సి హెచ్ ఓ కృష్ణంరాజు,వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు, ఎంఎల్ హెచ్పిలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు మంచి చేసే ప్రభుత్వమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర మంత్రి టి.జి భరత్ వెల్లడి,**
**20 ఏళ్లు తమ ప్రభుత్వం కొనసాగితే దేశంలోనే అగ్రస్థానముగా నెంబర్ వన్ ఏపీ రాష్ట్రం,**
**ఎమ్మిగనూరులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డితో కలిసి పాల్గొన్న మంత్రి టి.జి. భరత్,**



ఎమ్మినూర్, జులై, 11 (శ్రీ చక్ర ):-పాదయాత్ర చేసి ముద్దులు పెడితే మరోసారి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులోని లక్ష్మీ నగర్లో ఎమ్మెల్యే బి.వి జయనాగేశ్వర్ రెడ్డితో కలిసి ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమది మంచి ప్రభుత్వం అన్నారు. గత ప్రభుత్వం కంటే వంద రెట్లు మంచిగా తమ పాలన ఉందన్నారు. మంచి పనులు ఇలాగే జరగాలంటే తమ ఎన్డీఏ ప్రభుత్వం మరో 20 సంవత్సరాలు ఇలాగే కొనసాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజలందరి ఆశీస్సులు ఉంటేనే ఇది సాధ్యమవుతుందన్నారు. వైసీపీ నేతలకు విషప్రచారం చేయడం తప్ప ఇంకేమీ పని ఉండదన్నారు. సాక్షి పేపర్, ఛానల్‌లో ఏదో చూపిస్తూ తమపై తప్పుడు ప్రచారాలు చేస్తుంటారన్నారు. ఇంట్లో తల్లికి, చెల్లికి న్యాయం చేయని వ్యక్తి రాష్ట్ర ప్రజలకు ఏం న్యాయం చేస్తాడో ప్రజలు ఆలోచించాల్సిన పరిస్థితి ఆసన్నమైనదని తెలిపారు. తమ నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు ఎప్పుడూ అభివృద్ధి గురించే ఆలోచిస్తారన్నారు. ఏడాది కాలంలో ఎన్నో మంచి పనులు చేశామని ఆయన చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే ఎన్నో రికార్డులు సాధించామన్నారు. ఇటీవల ఎకనామిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ నిర?ళి8:17 ఖఓ, 7/11/2025రి +91 97038 60909: నిర్వహించిన సర్వేలో పరిశ్రమల ఏర్పాటుకు, వ్యాపారాల నిర్వహణకు అత్యంత అనుకూల వాతావరణం ఉన్న రాష్ట్రాల్లో ఏపీకి 4వ స్థానం వచ్చిందన్నారు. 175 నియోజకవర్గాల్లో ఎం.ఎస్.ఎం.ఈ పార్కులు ఏర్పాటుచేసి స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఇక ఎమ్మిగనూరు అభివృద్ధికి ఎమ్మెల్యే బి.వి జయనాగేశ్వర్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నట్లు మంత్రి టి.జి భరత్ చెప్పారు. ఇక్కడ ఎం.ఎస్.ఎం.ఈ పార్కు ఏర్పాటుచేయడం జరిగిందని.. దీని ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు.. అంతేకాకుండా ఓర్వకల్లులో ఎన్నో పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయన్నారు. దీనివల్ల ఈ ప్రాంతం యువత చదువులు పూర్తవ్వగానే ఇక్కడే ఉద్యోగాలు చేసేందుకు అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇంటింటికీ వెళ్లిన సమయంలో ప్రజలతో మాట్లాడుతూ.. తాము చెప్పినట్లుగా అధికారంలోకి రాగానే పింఛన్ పెంచి వెంటనే ఇచ్చామన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా ఐదేళ్లు పెంచి ఇవ్వలేదని ఆయన ప్రజలకు వివరించారు. సెలవు రోజు ఉంటే ఒక్కరోజు ముందుగానే పింఛన్ ఇవ్వాలన్న గొప్ప ఆలోచన సీఎం చంద్రబాబు నాయుడుకు వచ్చిందన్నారు. తల్లికివందనం డబ్బులు అకౌంట్లో పడ్డాయా అని అడిగి తెలుసుకున్నారు. సమస్యలుంటే నోట్ చేసుకొని పరిష్కరిస్తామని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు



# కర్నూలు నగర అభివృద్ధికి కృషి చేస్తున్నాం

## పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్



కర్నూలు ,జూలై 11 (శ్రీచక్ర): కర్నూల్ నగర అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నాం అని పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 45వ వార్డు అశోక్ నగర్ నందు పలు కాలనీల కు చెందిన అభివృద్ధి పనులకు మంత్రి పూజా కార్యక్రమాలు నిర్వహించి పైలాన్ ను ఆవిష్కరించారు.మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ నిధులు 75.70 లక్షలు వెచ్చించి శ్రీనగర్( రూ49 లక్షలు ), అశోక్ నగర్(రూ17 లక్షలు )లలో మురుగు నీటి కాలువలు అభివృద్ధి చేయుటకు మరియు శ్రీకృష్ణ కాలనీ(రూ9.70 లక్షలు) యందు రోడ్డు ఎత్తు పెంచడానికి ఈ నిధులు వినియోగించడానికి అనుమతులు ఇచ్చామని మంత్రి తెలియజేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్ ను మూడు నెలల లోపల తీసుకున్న పనులు పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు. స్థానిక ప్రజలు మురళి , ప్రసాద్ తదితరులు స్థానిక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొని రాగా సమస్యలు అన్నియు తీర్చడానికి మరియు నగర అభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉన్నామని మంత్రి ఈ సందర్భంగా వారికి తెలియజేశారు. ఈ అభివృద్ధి పనుల పూజా కార్యక్రమంలో ఇన్చార్జ్ సూపర్డెంట్ ఇంజనీర్ శేషసాయి,డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గంగాధర్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి,45 వార్డు కార్పొరేటర్ మాణక్యమ్మ , ప్రసాద్, మురళీ తదితరులు పాల్గొన్నారు.

# నగర సమగ్రాభివృద్ధికి కృషి

## నగరపాలక నూతన కమిషనర్ పి.విశ్వనాథ



కర్నూలు, జూలై 11(శ్రీచక్ర): నగర సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని నగరపాలక సంస్థ నూతన కమిషనర్ పి.విశ్వనాథ అన్నారు. శుక్రవారం నగరపాలక కార్యాలయంలో ఆయన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని, రహదారుల విస్తరణ, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, అన్యాక్రాంతమైన పార్కు స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కాగా కమిషనర్‌కు అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్‌ఓ జునైద్, ఇంచార్జ్ ఎస్‌ఈ శేషసాయి, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# కర్నూలు ఎంతో అభివృద్ధి చెందుతుంది.. రాష్ట్ర మంత్రి టి.జి భరత్






కర్నూలు, జూలై 11 (శ్రీచక్ర): రానున్న రోజుల్లో కర్నూలు ఎంతో అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. శుక్రవారం నగరంలోని సుంకేసుల రోడ్డులో ఉన్న సెయింట్ జోసెఫ్ డిగ్రీ కాలేజీలో నిర్వహించిన మై సిటీ- మై రోల్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నగరంలోని పలు కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ఏర్పాటుచేస్తుందన్నారు. కర్నూలు విద్యార్థులు అనంతపురంలో ఏర్పాటుచేసే ప్రాంతీయ స్పోక్స్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తమ ప్రభుత్వం అన్ని జిల్లాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందన్నారు. ఓర్వకల్లు, కొప్పర్తి పారిశ్రామికనోడ్‌లను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. పరిశ్రమలు వచ్చి రానున్న రోజుల్లో కర్నూలు ఊహించని విధంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఇక ప్రజలు నగర అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకూడదన్నారు. పార్కింగ్, ఆక్రమణల విషయంలో విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు.

# స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్ ద్వారా పేద కుటుంబాలకు ఆసరా


**బోయ కౌలుట్లయ్య కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థికసాయం**
**మార్గదర్శిగా ముందుకు వచ్చిన సుశీల నేత్రాలయ వైద్యశాల కంటి వైద్య నిపుణులు డా.సుధాకర్ రావు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



కర్నూలు, జూలై 11 (శ్రీచక్ర): స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్ ద్వారా పేద కుటుంబాలను ఆదుకోవడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్- మార్గదర్శి - బంగారు కుటుంబం కింద గోనెగండ్ల నివాసి బోయ కౌలుట్లయ్య అనే రైతు కుటుంబానికి కలెక్టర్ రూ.2 లక్షల చెక్ ను అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదల బతుకుల్లో వెలుగు నింపేలా స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు... గోనెగండ్లకు చెందిన బోయ కౌలుట్లయ్య పేదరికం వల్ల ఇబ్బందులు పడుతుండడంతో బంగారు కుటుంబంగా గుర్తించి మార్గదర్శిగా ముందుకు వచ్చిన సుశీల నేత్రాలయ వైద్యశాల కంటి వైద్య నిపుణులు డా.సుధాకర్ రావు ద్వారా ఆర్థిక సాయం చేయడం జరిగిందన్నారు.. 2 లక్షల రూపాయల డబ్బుతో పాడి గేదెలను కొనుగోలు చేసి జీవన ఉపాధి కల్పించుకోవాలని కలెక్టర్ కౌలుట్లయ్యకు సూచించారు.. మంచి పాడి గేదెలను చూసి ఇప్పించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పశుసంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు.. మిగిలిన డబ్బుతో ఏవైనా లోన్ లు ఉంటే తీర్చేసుకుని వ్యవసాయం చేసుకోవాలని కలెక్టర్ రైతుకు తెలిపారు.. బంగారు కుటుంబం గా గుర్తించిన కౌలుట్లయ్య కుటుంబానికి మార్గదర్శిగా సుశీల నేత్రాలయ వైద్యశాల కంటి వైద్య నిపుణులు డా.సుధాకర్ రావు గారు రూ.2 లక్షలు అందించడం అభినందనీయమని కలెక్టర్ డా.సుధాకర్ రావుని అభినందించారు. అవకాశమున్న వారు ఈ విధంగా ముందుకు వచ్చి బంగారు కుటుంబాలకు ఆసరాగా నిలవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.. ఆర్థిక సాయమే చేయనక్కర్లేదని, బంగారు కుటుంబాలకు మెంటార్ గా విద్యా, ఉపాధి తదితర అంశాల్లో గైడెన్స్ ఇచ్చి వారికి తగిన సహకారం అందించవచ్చని కలెక్టర్ సూచించారు.. పారిశ్రామికవేత్తలు, వ్యాపారులే కాకుండా ఉద్యోగులు కూడా ముందుకు రావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.. పీ-4ను జయప్రదం చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన, ఆర్థికంగా అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్ నిర్మాణం సాధ్యమవుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో సుశీల నేత్రాలయ వైద్యశాల కంటి నిపుణుడు డా.సుధాకర్ రావు, జిల్లా పశు సంవర్థక శాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇచ్చినా, మైనర్లు వాహనాలు నడిపినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు

**మైనర్ల కు వాహనాలు ఇస్తే వాహన యజమానుల పై చర్యలు**
**గత 6 నెలలో 640 కేసులు నమోదు**
**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



కర్నూలు, జూలై 11 (శ్రీచక్ర): జిల్లాలో మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతూ వారి వాహనాలకే కాక పక్కవారి వాహనాలకు సైతం ప్రమాదాలు తెచ్చిపెడుతున్న మైనర్ల పై చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక దృష్టి సారించామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శుక్రవారం తెలిపారు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయసు కలిగిన మైనర్లు ద్విచక్ర వాహనాలు, ఇతర రకాల వాహనాలు నడిపినట్లు గుర్తిస్తే వారిపై మరియు వాహన యజమానులు, వారి తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. మైనర్లు వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి ఆపి వారికి మొదటి తప్పిదముగా వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి వదిలివేయడం జరుగుతుందన్నారు. మరలా ఇలాగే వాహనాలు నడుపుతూ పట్టుబడితే రూ. 5 వేలు జరిమానా విధిచడం జరుగుతుందన్నారు. మరోసారి వాహనం నడుపుతూ ర్యాష్ డ్రైవింగ్ చేస్తే వారి తల్లిదండ్రులకు జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు. మరలా మరలా అదే విధంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకి కారణమైతే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాక లైసెన్స్ ను జీవితాంతం రద్దు చేయడం జరుగుతుందన్నారు. మితిమీరిన వేగంతో, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసినా, సైలెన్సర్లు తీసి ద్విచక్ర వాహనాలతో విన్యాసాలు చేసి ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగించినా చట్టప్రకారం వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ యొక్క పిల్లలకు వాహనాలు ఇచ్చే సమయంలో వారి వయసుకు తగ్గట్లుగా వారితో మెలగడం మంచిదని, మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలు జరిగితే ఆ ప్రమాదాలకు కారణమైన మైనర్ల తల్లిదండ్రులు, వాహన యజమానులపై పూర్తి చర్యలు తీసుకోబడతాయన్నారు. రహదారి ప్రమాదాలను అరికట్టి, ప్రజల ఒదరూ సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరాలనే, ప్రజలందరూ జిల్లా పోలీసు వారికి సహకరించాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు. గత 6 నెలలో జనవరి 171 కేసులు , జరిమానా రూ. 91,485. ఫిబ్రవరి 398 కేసులు , జరిమానా రూ. 2,12,930. మార్చి 13 కేసులు, రూ. 65,455. ఏప్రిల్ 9 కేసులు రూ. 45,315, మే 30 కేసులు , రూ. 1,51050. జూన్ 19 కేసులు రూ. 95,665 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు చేశారని జిల్లా ఎస్పీ తెలిపారు.

# రైళ్లల్లో ఆకస్మిక తనిఖీలు

## గంజాయి అక్రమ రవాణా నిర్మూలనకు కృషి





కర్నూలు, జూలై 11 (శ్రీచక్ర): గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ఈగల్ టీం ఐజి ఆకే రవి కృష్ణ ఉత్తర్వుల మేరకు కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ రైళ్లల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని కర్నూలు పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా శుక్రవారం కాచిగూడ నుండి గుంటూరు కు కర్నూలు మీదుగా వెళ్లే గుంటూర్ ఎక్స్‌ప్రెస్ రైలు లో ( ట్రైన్ నెంబర్ 17254 ) ని బోగీలను తనిఖీలు చేశారు. గంజాయి, మత్త పదార్దాల నిర్మూలనకు , అక్రమరవాణాను అరికట్టే విధంగా చర్యలు చేపట్టారు. డ్రగ్స్ పై సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు గాని , స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని పోలీసు అధికారులు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా సమాచారం అందించాలని కోరారు. ఈ తనిఖీలలో ఈగల్ టీం ఎస్సై సుజన్ కుమార్, కర్నూలు టు టౌన్ ఎస్సై సతీష్ కుమార్ యాదవ్, ఈగల్ టీం పోలీసులు, డాగ్స్ స్క్వాడ్ పోలీసులు , రైల్వే ఆర్‌పీఎఫ్ , జి ఆర్ పి పోలీసులు పాల్గొన్నారు.

# హుబ్లి, ధారవాడలో సుదర్శన హోమం



మంత్రాలయం, జూలై 11,(శ్రీచక్ర) : కర్నాటక రాష్ట్రంలోని హుబ్లి, ధార్వాడ మఠాలలో శుక్రవారం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు సుదర్శన హోమం, తప్తముద్ర ధారణ చేశారు. ముందుగా హుబ్లి, ధార్వాడ్‌లోని ఎస్ ఎస్ ఆర్ ఎస్ మఠాలను సందర్శించిన పీఠాధిపతులు శ్రీ సుభదేంద్రతీర్థులకు భక్తులు, శిష్యులు ఘన స్వాగతం పలికారు. సుదర్శన హోమం, తప్తముద్ర ధారణ చేశారు. అనంతరం శ్రీ మూల రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. భక్తులు, శిష్యులు పీఠాధిపతులకు గురువందనం సమర్పించి వైభవంగా తులాభారం నిర్వహించారు.

# చెత్తా రహిత నగరంగా తీర్చిదిద్దుతాం

**స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్**
**డోర్‌టుడోర్ చెత్త సేకరణ వంద శాతం నిర్వహిస్తాం**
**చెత్తా సేకరణకు 91 ఎలక్ట్రిక్ వాహనాలు**



కర్నూలు, జూలై 11(శ్రీచక్ర): కర్నూలు నగరంలో అనేక మార్పుచేర్పులకు శ్రీకారం చుట్టి చెత్తా రహిత నగరంగా తీర్చిదిద్దుతామని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. శుక్రవారం ఆయన నగరంలోని గార్గేయపురం, జొహరపురం ప్రాంతాల్లో డంప్ యార్డులను పరిశీలించారు. అనంతరం నగరపాలక కార్యాలయంలో కమిషనర్ పి.విశ్వనాథతో కలిసి మున్సిపల్ అధికారులతో సమావేశమయ్యారు. తర్వాత విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పట్టాభి మాట్లాడుతూ కర్నూలును చెత్తా రహిత నగరంగా తీర్చిదిద్దుతున్నామని, ఆ దిశగా పలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చెత్తా సేకరణకు 91 ఎలక్ట్రిక్ వాహనాలను టెండర్ పిలిచామని, రెండు మూడు నెలల్లో నగరానికి వస్తాయన్నారు. జొహరపురం, గార్గేయపురం డంప్ యార్డుల్లో లెగసి, సాలిడ్ వెస్టేజ్ మేనేజ్మెంట్ ప్లాంట్లను పరిశీలించి, అధికారులకు తగు సూచనలు చేసినట్లు పేర్కొన్నారు. జోహరపురం డంప్ యార్డులో చెత్త నుండి 15 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గార్బేజ్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టం (జిటియస్) త్వరలో తీసుకోరాబోతున్నామని, అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. దానికోసం రెండు వాహనాలు మంజూరు చేస్తున్నామని, తద్వారా చెత్తా సేకరణ వాహనాల ప్రయాణం తగ్గించవచ్చని తెలిపారు. నగరంలో నుండి 200-220 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుందని, కర్నూలుతో పాటు పరిసర పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో చెత్తా నిల్వ లేకుండా వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ నిర్మాణానికి టెండర్ పిలవడం జరుగుతుందన్నారు. వేస్టేజ్‌తో వచ్చే సంవత్సరం 4 లక్షల టన్నుల ఎరువులను తయారు చేసి 50 మార్కెటింగ్ సంస్థల ద్వారా రైతులకు పంపిణీ చేస్తామన్నారు. వేస్ట్ ఫ్యాకల్టీ, వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ల నిర్మాణ ప్లాంట్లను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కర్నూల్ నగరం స్వచ్ఛ సర్వేక్షన్లో మంచి ర్యాంకు సాధించాలని ఆకాంక్షించారు. నూతనంగా తీసుకొచ్చే ఎలక్ట్రిక్ వాహనాల్లో క్లాప్ ఆటో డ్రైవర్లకు ప్రాధాన్యతను ఇస్తామన్నారు. గతంలో జరిగిన అవకతవకలు, అవినీతిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, ఇంచార్జీ ఎస్‌ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



# అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయండి

## ఏడు మండలాల ఎంపీడీఓ లకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం దిశానిర్దేశం



పిచ్చాటూరు,జూలై 11(శ్రీచక్ర): సత్యవేడు నియోజకవర్గంలో అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సూచించారు.శుక్రవారం సాయంత్రం పిచ్చాటూరు ఎంపీడీఓ కార్యాలయంలో నియోజకవర్గం లోని ఏడు మండలాలకు చెందిన ఎంపీడీఓలతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధానంగా గ్రామీణ రోడ్లు,త్రాగునీరు,స్మశానాలు అభివృద్ధి పై దృష్టి సారించాలని ఎంపీడీఓలకుదిశా నిర్దేశంచేశారు.అలాగే ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే సన్నకారు,చిన్నకార రైతులకు పండ్ల తోటలు పెంపకం, కాలువలు,చెరువులు పూడిక తీత పనులు ద్వారా కూలీలకు పనులు కల్పించడం వంటి పనులు విరివిగా చేపట్టాలన్నారు.అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇస్తే నిధులు మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.అభివృద్ధి పనులు చేయడంలో ఎక్కడా రాజీ పడవద్దని,ఎక్కడైనా సమస్య తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.అలాగే అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి పెన్షన్లు,ఇల్లు మంజూరు వంటి సంక్షేమ కార్యక్రమాలు విరివిగా చేపట్టాలన్నారు.ఇలాంటి పనులకు తమవంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ సమావేశానికి పిచ్చాటూరు తో పాటు నాగలాపురం, నారాయణవనం,బుచ్చి నాయుడు కండ్రిగ,వరదయ్య పాలెం,కేవిబి పురం,సత్యవేడు మండలాలకు చెందిన ఎంపీడీఓలు పాల్గొన్నారు.

# కలెక్టర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఆదిమూలం



సత్యవేడు, జూలై 11(శ్రీచక్ర):కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ అష్ట ఐశ్వర్యాలు పొంది నిండు నూరేళ్ళు చల్లగా జీవించాలని ఎమ్మెల్యే కోనేటి ఆది ఆదిమూలం ఆకాంక్షించారు.శుక్రవారం కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పుట్టిన రోజు ను పురస్కరించుకొని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తిరుపతిలోని కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని కలెక్టర్ గారికి శాలువా కప్పి,పుష్ప గుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# సత్యవేడు నియోజకవర్గంలో శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టండి.

## జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజును కోరిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



సత్యవేడు,జూలై 11(శ్రీచక్ర):సత్యవేడు నియోజకవర్గంలో శాంతి భద్రతలను పరిరక్షించాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజును ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు.శుక్రవారంఉదయం తిరుపతిలోని జిల్లా ఎస్పీ కార్యాలయానికి ఎమ్మెల్యే చేరుకొని ఈవేరకు ఎస్పీ హర్షవర్ధన్ రాజుకు వినతి పత్రం సమర్పించారు.అంతకుముందు జిల్లాఎస్పీ హర్షవర్ధన్ రాజు కు ఎమ్మెల్యే శాలువా కప్పి,పుష్పగుచ్చంఅందించి ఘనంగా సత్కరించారు.తన వినతులకు జిల్లాఎస్పీసానుకూలంగాస్పందించినట్లు ఎమ్మెల్యే ఆదిమూలం వెల్లడించారు.

# సామాన్యులకు హక్కులు లేవా - వారికి రాజ్యాంగ ఫలాలు దక్కవా..

## ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి జాతీయ ఛైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ మండిపాటు



తిరుపతి, జూలై 11 (శ్రీచక్ర): సామాన్యులకు హక్కులు లేవా... వారికి భారత రాజ్యాంగం అందించే ఫలాలు దక్కవా అని సోసియాల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ ఛైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం తిరుపతిలోని జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో విజయ్ కుమార్ మాట్లాడుతూ సామాన్య ప్రజలంతా రోజువారీ కూలి పనులకు వెళ్లే వాళ్ళు అని, ఆ వచ్చే డబ్బులతోనే తిండిగింజలు, నిత్యావసర సరుకులు కొనుగోలు చేస్తారని పేర్కొన్నారు. అటువంటివారిపై కొత్తగా స్మార్ట్‌మీటర్ల పేరుతో అదనపు విద్యుత్‌ఛార్జీలు మోయలేని భారాలుగా మారాయని మండిపడ్డారు. ఈ క్రమంలో 'ఈ ఛార్జీలు ఏంటీ?.. చెల్లించలేము' అని ప్రశ్నించే హక్కు ప్రజలకు ఉందన్నారు. కానీ కార్పొరేట్ల కనుసన్నల్లో పనిచేసే ప్రభుత్వాలు నిరసన వ్యక్తం చేసే స్వేచ్ఛను హరిస్తున్నాయని, నేటికీ ఈ నిరంకుశ పాలకులకు ప్రజల మానవ హక్కులను హరించడం పరిపాటిగా మారిందన్నారు. కార్పొరేట్ కంపెనీలకు మాత్రం పన్నులు తగ్గిస్తారు కానీ సామాన్యులపై భారాలు మాత్రం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసమానతలు లేకుండా చేయడమనేది మానవ హక్కులను అభివృద్ధి చేయడమే అన్నారు. దేశంలో 1993లో రూపొందిన మానవహక్కుల పరిరక్షణ చట్టం 1994, జనవరి 8 నుండి అమలులోకి వచ్చిందన్నారు. మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించడం కోసం కోర్టులతో పాటు మానవ హక్కుల కమిషన్‌లు ఏర్పాటు చేయబడ్డాయని తెలిపారు. రాష్ట్ర స్థాయిలోనూ మానవ హక్కుల కమిషన్‌లను ఏర్పాటు చేయాలని సూచించినా, దేశంలో నేటికీ కొన్ని రాష్ట్రాలకు మానవ హక్కుల కమిషన్‌లు లేవు అన్నారు. జాతీయ మానవహక్కుల కమిషన్‌లు స్వయంగా విచారణ జరిపించేందుకు ఓ వ్యవస్థ ఉండాలని, చాలాచోట్ల ఆ పరిస్థితి లేదు అన్నారు. ఇప్పటికే అధికారంలో ఉన్న అధికారులతో విచారణ జరిపించడంతో బాధితులకు న్యాయం జరగడంలేదని సర్వేలు వెల్లడిస్తున్నాయని పేర్కొన్నారు. రాజ్యాంగ హక్కులనూ, అంతర్జాతీయ సూత్రాలను ఉల్లంఘిస్తూ కొంతమంది పోలీసు అధికారులు ప్రజలతో అమానుషంగా వ్యవహరిస్తున్నారన్నారు. పోలీస్ కస్టడీలో జరుగుతున్న మరణాల పట్ల జాతీయ మానవ హక్కుల కమిషన్ చేసిన మార్గదర్శక సూత్రాలను ఏమాత్రం పాటించడం లేదని కొంతమంది అధికారులు అలా చేయడం చట్టాన్ని ఉల్లంగించడమే అన్నారు. అక్రమ కేసులు బనాయించడం, అక్రమంగా నిర్బంధించడం, మానవ హక్కుల ఉల్లంఘనలో భాగమే అని అవగాహన కల్పించారు. అందుకే సామాన్యులకు న్యాయం జరగాలంటే కనీసం అన్ని రాష్ట్రాలకూ మానవహక్కుల కమిషన్‌లు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా హ్యూమన్ రైట్స్ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

## కరపత్రాల పంపిణీ/గ్రూప్ రాజకీయాలు తావు లేకుండా,అభివృద్ధి పై దృష్టి పెడదాం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి పిలుపు





కేవీబీపురం,జూలై 11(శ్రీచక్ర)తిరుపతి జిల్లా,సత్యవేడు నియోజకవర్గం,కేవీబీపురం మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని అంజూరు గ్రామంలో సత్యవేడు నియోజకవర్గం టీడీపీ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజలకు సుపరిపాలన విధానం గురించి అవగాహన కల్పించేందుకు కరపత్రాల పంపిణీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో సత్యవేడు నియోజకవర్గం టీడీపీ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొని,ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అందుబాటులో ఉన్న సేవల గురించి వివరించారు.ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాలు, సమస్యలను కూడా నమోదు చేశారు.శంకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రూప్ రాజకీయాల వలనే టీడీపీకి కంచుకోట అయిన సత్యవేడులో 3700 ఓట్లు తక్కువ మెజారిటీ రావడం జరిగిందని, అలాంటి గ్రూప్ రాజకీయాలకు తావు లేకుండ,టీడీపీ బలోపేతం కోసమే టీడీపీ జాతీయ అధ్యక్షులు నియోజకవర్గం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ గా నియమించారని అన్నారు.జనసేన,బీజేపీ,ఎన్ డి ఏ ప్రభుత్వంలో కీలక భాగస్వామ్యం వహిస్తున్నాయని అన్నారు.నాయకులు మాట్లాడుతూ "ప్రజల అవసరాలను గుర్తించి, ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడనుంది" అని తెలిపారు.ఈ సందర్భంగా గ్రామాల్లో శుభ్రత,తాగునీటి సౌకర్యాలు,రూ.15 వేలు పింఛను ఇప్పించాలని,సీసీ రోడ్డు వేయాలని,హౌస్‌హోల్డ్ సర్వే లాంటి అంశాలు దృష్టికి అందించడంతో, సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం కొఱకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులతో పాటు,నియోజకవర్గం లోని ఇతర మండలాల నాయకులు పాల్గొన్నారు.

# జగన్నాథగిరి పిఎసిఎస్ ఛైర్మన్గా కొండమూరి బాధ్యతలు

## పలువురు కూటమి నేతలు హాజరు విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరిస్తా: ఛైర్మన్





కొండమూరి.కాజులూరు, జూలై 11(శ్రీచక్ర) రామచంద్రపురం నియోజకవర్గ కాజులూరు మండల జగన్నాదగిరి పిఎసిఎస్ ఛైర్మన్గా టీ .మామిడాడ గ్రామానికి చెందిన జనసేన యువ నాయకులు కొండమూరి సత్యనారాయణ శుక్రవారం జగన్నాథపురం గ్రామంలో గల సొసైటీ కార్యాలయం నందు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన నియోజకవర్గానికి చెందిన పలువురు కూటమి చెందిన పార్టీ శ్రేణులు సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఛైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆశీస్సులతో పాటు నియోజకవర్గ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ ప్రోద్భలంతో మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం ఆశీస్సులతో తాను ఈరోజు జగన్నాథగిరి పిఎసిఎస్ ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టడం జరిగిందని నూతనంగా ఛైర్మన్ పదవి చేపట్టిన సత్యనారాయణ సందర్భంగా పేర్కొన్నారు. అలాగే తాను ఇతనివాహంలో బాధ్యతగా వ్యవహరిస్తూ సొసైటీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని ఈ సందర్భంగా సత్యనారాయణ పేర్కొన్నారు.ఇదిలా ఉండగా వీరబోయిన వెంకట్రావు, నల్ల శ్రీ వసంత హరిణి లు సొసైటీ పర్సల్గా ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం అభిమానులు సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటీసీలు కొప్పన లక్ష్మి ,గొల్లపల్లి సింహాద్రి రావు, మండల జనసేన యూత్ అధ్యక్షులు కూనపు రెడ్డి శివకృష్ణ,కొమ్మిరెడ్డి సురేష్ , డిసీ అధ్యక్షులు లఖాని కృష్ణ చైతన్య, కోలా వీరభద్రరావు (స్వామినాయుడు) పోలిశెట్టి సతీష్ , యాళ్ళ సుబ్రహ్మణ్యం,కొండమూరు రమేష్ కొండమూరు వీరభద్రరావు సుబ్రహ్మణ్యం కె. విష్ణుమూర్తి కట్టా రామకృష్ణ ,పెంకె అప్పన్న , యాళ్ళ సత్తిబాబు ,సలాది సీతారామయ్య, పైడికొండల స్వామి నాయుడు, యాళ్ళ చంద్రశేఖర్, కోటికలపూడి దొరబాబు ,ఎం.వీరవెంకట సత్యనారాయణ ,పైడికొండల రాజు, దవలూరి రమేష్ , పిఎసిఎస్ కార్యదర్శి కొండమూరి నరేష్, పలువురు కోటముకు చెందిన నాయకులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పదిలం బెన్నబాబుకు...మరో గౌరవం..

## ఢిల్లీ సాహిత్య సేవా అవార్డు కౌన్సిల్ ద్వారా గౌరవ డాక్టరేట్..




అన్నవరం, జూలై 11 ( శ్రీచక్ర ) : కాకినాడ జిల్లా అన్నవరం గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు పదిలం. బెన్నబాబు గత కొన్ని దశాబ్దాలుగా వైద్య రంగంలో ప్రజలకు అనేక సేవలు అందిస్తూ బేసిక్ మెడికల్ ప్రొవైడర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గా మరియు రాష్ట్ర అనుభవ వైద్య సంఘాల సమాఖ్య(ఫెడరేషన్) రాష్ట్ర పోలిట్ బ్యూరో, రాష్ట్ర సమాచార, ప్రచార శాఖ కార్యదర్శి గా, రెడ్ క్రాస్ లైఫ్ మెంబర్ గా, సెయింట్ జాన్ అంబులెన్స్ లైఫ్ మెంబర్ గా, ఇంటర్నేషనల్ హూమన్ రైట్ అండ్ క్రైమ్ కంట్రోలు లైఫ్ మెంబర్ గా, నేషనల్ యాంటీ కరప్షన్ కమిషన్ లైఫ్ మెంబర్ గా ఉంటూ అన్నవరం పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. నిరుపేదలకు ఉచితంగా చికిత్స చేస్తున్నారు. వైద్యం తో పాటు, వివిధ సేవా కార్యక్రమాలు అందిస్తున్నందుకు గాను జూలై 1వ తేదీ డాక్టర్స్ డే సందర్భంగా సాహిత్య సేవా అవార్డు కౌన్సిల్ న్యూ ఢిల్లీ ద్వారా గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రధానం చేసారు. ఈ సందర్భంగా"గౌరవ డాక్టరేట్" అవార్డు గ్రహీత పదిలం.బెన్నబాబు మాట్లాడుతూ తనను ఈ అవార్డుకు ఎంపిక చేసిన సాహిత్య సేవా అవార్డు కౌన్సిల్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ తనకు వచ్చిన ఈ అవార్డు మరింత బాధ్యతను పెంచిందని తెలిపారు.

# బూత్ లెవెల్ అధికారులకు బిఎల్ఓ ట్రైనింగ్.

కాజులూరు, జూలై 11(శ్రీచక్ర)భారత ఎన్నికల కమిషన్ ఆదేశాలు మేరకు నేనుబూత్ లెవెల్ అధికారులకు బి ఎల్ ఓ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం ఇందులో భాగంగా రామచంద్రపురం నియోజక వర్గంలోని కాజులూరు మండలంలో గల బి ఎల్ ఓలకు ఈ ఉదయం 09:00 గంటలకు , కాజులూరు ఎంపీడీవో కార్యాలయంలో ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. కార్యక్రమంలో కాజులూరు మండల తహశీల్దార్, ఠాగూర్ ,డిప్యూటీ తహశీల్దార్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్, మరియు ట్రైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు. ఇందులో భాగంగా నియోజక వర్గంలో ఓటర్లకు అవగాహన కల్పించు అంశాలుతోపాటు కొత్త ఓటర్ల నమోదు మరియు డెత్ ఓటర్ల తొలగింపు, ఓటర్ల నమోదులో తప్పులు సవరించుట మరియు ఎలక్షన్ సంబంధిత అంశములపై బి ఎల్ ఓ లకు పరీక్షలు నిర్వహించి వారికి ప్రశంశా పత్రాలు తహశీల్దార్ ఠాగూర్ చేతులు మీదుగా అందజేసారు.




# విద్యార్థులు డిగ్రీతో పాటు స్కిల్ నేర్చుకోవాలి: ప్రిన్సిపల్ రామకృష్ణ.




రామచంద్రపురం, జూలై 11(శ్రీచక్ర) విద్యార్థులు డిగ్రీతోపాటు స్కిల్ నేర్చుకుని కుటుంబ, సామాజిక విశాఖపట్నం అవగాహన పెంపొందించుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ విద్యార్థులకు సూచించారు. ఈ మేరకు శుక్రవారంప్రభుత్వ డిగ్రీ కళాశాల రామచంద్రపురంలో ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకుని సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ రామక్రిష్ణ మాట్లాడుతూ నేటి సమాజంలో భారత దేశం జనాభా పెరుగుదల వలన నిరోగ్యదత పెరుగుతుందని, నేటి యువత డిగ్రీతో పాటు,స్కిల్నేర్చుకోవాలని,కుటుంబ జీవితం, సామాజిక విషయాల పట్ల అవగాహన కలిగి ఉండాలని,లింగ వివక్షత లేకుండా ఉండాలి మరియు వివాహం చేసేటప్పుడు వయస్సును చూసుకోవాలని సమావేశంలో తెలియజేశారు.ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ హెడ్ బి.రవికుమార్ గారు భారత దేశం జనాభాలో మొదటి స్థానంలో ఉందని ,అదేవిధంగా యువత కూడా మనదగ్గరే ఉన్నారని,ఉపాధి అవకాశాలు కోసం కావలసిన నైపుణ్యాలు అభివృద్ధి చేసుకోవాలని తెలియజేశారు.బి. ఏ. విద్యార్థులు నవ్య,భవానీ ఇద్దరూ కూడా పెరుగుతున్న జనాభా వల్ల కలిగే లాభాలు, నష్టాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు.ఈ కార్యక్రమంను పురస్కరించుకుని విద్యార్థులు పోస్టర్ ప్రజెంట్ చేసారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పద్మజ గారు మాట్లాడుతూ యువతలో పట్టుదల పని పట్ల నిబద్ధత,సహనం,విషయాలపట్ల అవగాహన ఉన్నప్పుడు మాత్రమే ఈ పోటీ ప్రపంచలో నెగ్గుకురాగలరని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎకనామిక్స్ సుదర్శన్, డా.రమణ,డా.లక్ష్మి జనాభా దినోత్సవం కోసం ఉపన్యాసం ఇచ్చారు.ఇతర అధ్యాపకులు ,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తూర్పు ఫ్యాన్ లో పదనిసలు

రాజమండ్రి, జూలై 11,మ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వైసీపీకి చాలా పట్టుంది అంటుంటారు. నాయకత్వపరంగా కూడా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో బలమైన నాయకులు ఉండడం, సీనియర్లు ఉండడం కూడా కలిసొచ్చే అంశం. అయితే ఈ బలమైన నాయకుల్లో ఇప్పుడు సఖ్యత కొరవడి పార్టీ కార్యక్రమాల్లోనే ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకునే పరిస్థితికి వచ్చారట. రాజమండ్రి నుంచి అమలాపురం వరకు ఇదే వరుస అంటున్నారు పరిశీలకులు. పైకి ఒకే వేదికపై కలిసికట్టుగా కూర్చున్నప్పటికీ ఒకరిని చూస్తే మరొకరికి విపరీతమైన చిరాకు కలుగుతోందని అంటున్నారు. ఆ కొద్ది సమయం ఓపిక పడుతున్నారట. ఇలా పార్టీలో ముఖ్య నాయకత్వం నుంచి ద్వితీయ శ్రేణి నాయకత్వం వరకు ఇదే తంతు అంటూ పార్టీలోనే అసహనం వ్యక్తం చేస్తున్నారు కొందరు. ఇలా అయితే ఎలా? పార్టీలోనే సఖ్యత లేదు. ఇక వచ్చే ఎన్నికల్లో ఎలా నెగ్గుకురాగలుగుతాం.? అంటూ అనుమానాలు వ్యక్తం చేస్తున్నారట..ఒకప్పటి కాంగ్రెస్ పార్టీలో రాజమండ్రి అనగానే వెంటనే గుర్తుకు వచ్చేది జక్కంపూడి రామ్మోహనరావు ఫ్యామిలీనే. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఆయనకు అంతటి ప్రాధాన్యతనిచ్చారు. ఆయన మరణానంతరం ఆయన సతీమణి జక్కంపూడి విజయలక్ష్మి, కుమారుడు రాజా ప్రత్యక్ష రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించారు. ఆ తరువాత వైసీపీలో వచ్చిన జక్కంపూడి కుటుంబం జగన్‌కు అత్యంత సన్నిహితులుగా మారారు. ఈ క్రమంలోనే 2019 ఎన్నికల్లో వైసీపీలోకి ఒక్కసారిగా ఎంట్రీ ఇచ్చిన మార్గాని భరత్ పార్టీలోకి వచ్చిందే తడవుగా రాజమండ్రి ఎంపీ సీటు దక్కించుకున్నారు. వైసీపీ గాలిలో ఎంపీగా గెలవడం జరిగిపోయింది. రాజకీయ సమీకరణాలతో జక్కంపూడి రాజాను రాజమండ్రి పక్కనే ఉన్నటువంటి రాజానగరం నియోజకవర్గానికి పంపించారు. రాజమండ్రి అర్బన్, రాజమండ్రి రూరల్ స్థానాలు టీడీపీ కైవసం చేసుకోవడంతో ఎంపీగా గెలిచిన మార్గాని భరత్‌కు కలిసొచ్చింది.రాజమండ్రిలో అధికార పార్టీ తరపున ఒక్క ఎంపీ భరత్ ఉండడంతో తిరుగులేని పరిస్థితి తలెత్తింది. దీంతో ఒకప్పుడు రాజమండ్రి పరిసర ప్రాంతాల్లో తన అనుచరులకు అన్యాయం జరుగుతుందంటూ జక్కంపూడి రాజా, అతని సోదరుడు గణేష్ ఆరోపించడం, భరత్, జక్కంపూడి ఫ్యామిలీ మధ్య పూడ్చలేని అగాధం ఏర్పడింది. ఈ క్రమంలోనే ఒకరిపై ఒకరు ప్రెస్‌మీట్‌లు పెట్టుకుని మరీ ఆరోపణలు చేసుకున్నారు. ఎన్నికలకు ముందు రాజమండ్రి అర్బన్ నియోజకవర్గం భరత్‌కు అప్పగించడంతో ఈ వివాదం మరింత ముదిరింది. ఎన్నికల తరువాత కూడా ఒకే పార్టీలో ఉన్నా మార్గాని భరత్, జక్కంపూడి రాజా సోదరుల మధ్య మాటల యుద్ధం జరుగుతూనే ఉంది. మార్గాని భరత్‌పై జక్కంపూడి రాజా, అతని సోదరుడు గణేష్ పలు ఆరోపణలు చేయడం, అదే సమయంలో భరత్ కూడా జక్కంపూడి సోదరులపై ప్రత్యారోపణలు చేయడం జరుగుతోంది. రాజమండ్రి తరహాలోనే అంబేడ్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురంలోనూ వైసీపీలో అంతర్యుద్ధం తారాస్థాయికి చేరుతోంది. ఇటీవల జిల్లా స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం సందర్భంగా వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ కోసం ఏర్పాటు చేసిన స్వాగత ఫ్లెక్సీలో మాజీ ఎంపీ చింతా అనురాధ ఫోటో వేయడంపై వైసీపీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డిపై ఒక్కసారిగా ఫైర్ అయ్యారు మాజీ మంత్రి పినిపే విశ్వరూప్. ఆమెకు ఏ ప్రోటోకాల్ ఉందని ఫోటో వేశారని ప్రశ్నించారు. దీనికి ఆయన కూడా గట్టిగానే సమాధానం ఇచ్చారు. ఆమె మాజీ ఎంపీ గనుక వేశానని చెప్పారు. అయితే అక్కడున్న కొంతమంది సర్దిచెప్పడంతో వివాదం సద్దుమణిగింది. కానీ అంతుర్యుద్ధం ఆగలేదు. ప్రస్తుతం మరింత ముదిరిందంటున్నారు.అమలాపురం పార్లమెంటు కన్వీనర్ బాధ్యతలు విశ్వరూప్‌కు అప్పగించింది అధిష్టానం. అసెంబ్లీ నియోజకవర్గ బాధ్యతలను ఆయన కుమారుడు శ్రీకాంత్‌కు అప్పగించింది. అయితే ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన గనుక జరిగితే అమలాపురం అసెంబ్లీ సీటు జనరల్ అయ్యే అవకాశాలు లేకపోలేదు. దీంతో వీరంతా అల్లవరం నియోజకవర్గానికి వెళ్లే పరిస్థితి ఉంటుంది. మాజీ ఎంపీ స్వస్థలం అల్లవరం కావడంతో విశ్వరూప్ కుటుంబానికి అనురాధ పోటీ అవుతుందన్న ఉద్దేశ్యంతోనే విశ్వరూప్ ఇలా వ్యవహరిస్తున్నారా..? అనురాధ కూడా అల్లవరం నియోజకవర్గంపై కన్నేసిన క్రమంలోనే వీరిద్దరి మధ్య అగాధం నెలకొందా..? అన్న అనుమానం కోనసీమ ప్రాంతంలో ఉంది. మొత్తం మీద అటు రాజమండ్రి, ఇటు అమలాపురంలో మాత్రం వైసీపీ ముఖ్యనేతల్లో మాటల మంటలు అంటుకుని తారాస్థాయికి చేరుకుంటున్నాయి.

# పాదయాత్రలే తారక మంత్రమా



విజయవాడ, జూలై 11, వైఎస్ఆర్‌సీపీ అధ్యక్షు జగన్మోహన్ రెడ్డి మరోసారి పాదయాత్ర చేయాలని నిర్ణయించుకున్నారు. ఇటీవల కార్యకర్తల సమావేశంలో కూడా ఆయన ప్రకటించారు. ఇప్పుడు వైసీపీ ముఖ్య నేత పేర్ని నాని కూడా ఇదే ప్రకటన చేశారు. కృష్ణా జిల్లాలో జరిగిన పార్టీ సమావేశంలో రెండేళ్ల తర్వాత వైయస్ జగన్ పాదయాత్ర స్టార్ట్ అవుతుందని.. రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి జగన్ గారు వస్తారు.. మీతో మాట్లాడతారని పేర్ని నాని తెలిపారు ప్లీనరీ తర్వాత జిల్లా మీటింగ్స్.. ఆ తర్వాత పాదయాత్ర ఉంటుందన్నారు. రాష్ట్రంలోని ప్రజలతో నేరుగా సంబంధం బలోపేతం చేయడం, యువతను సమీకరించడానికి జగన్ పాదయాత్ర చేయాలనుకుంటున్నారు. జగన్ ఈ పాదయాత్రను 2029 ఎన్నికలకు ముందు పార్టీని పునరుద్ధరించేందుకు ఒక వ్యూహంగా ఖరారు చేసుకున్నారు. ఈ పాదయాత్ర జిల్లా స్థాయి సమావేశాలు , ప్లీనరీ సమావేశం తర్వాత ప్రారంభమవుతుందని ఇప్పటికే ప్రకటించారు. గతంలో జగన్ ప్రజా సంకల్ప యాత్ర పేరుతో 2017 నుంచి 2019 వరకు 3,648 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. 341 రోజులలో 134 నియోజకవర్గాల గుండా పాదయాత్ర సాగింది. ఈ సారి పాదయాత్ర కూడా రాష్ట్రవ్యాప్తంగా గ్రామ స్థాయిలో ప్రజలతో మాట్లాడుతూ సాగుతుందని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. ఈ పాదయాత్ర రాష్ట్రంలోని అన్ని జిల్లాలను కవర్ చేస్తుందని, ప్రత్యేకించి రైతులు, మహిళలు, యువత, మరియు వెనుకబడిన వర్గాల సమస్యలపై దృష్టి సారిస్తుందని జగన్ చెబుతున్నారు. 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో జూఖీఅఖ 151 నుండి 11 సీట్లకు పడిపోయింది. జగన్ తన పార్టీని పునరుద్ధరించేందుకు ఈ పాదయాత్ర మాత్రమే మార్గంగా భావిస్తున్నారు. పాదయాత్రకు ముందు, జగన్ జిల్లా స్థాయి పర్యటనలు చేపడతారు. ఏపీ రాజకీయాల్లో పాదయాత్రలకు ఓ ప్రత్యేకమైన స్థానం ఉంది. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర చేయడం ద్వారా 2014లో అధికారంలోకి వచ్చారు. ఆ తర్వాత ప్రతి ఎన్నికకు ముందు ప్రతిపక్ష నేతలు పాదయాత్ర చేయడం కామన్‌గా వస్తోంది. 2009లో చంద్రబాబు పాదయాత్ర చేయ లేదు కానీ.. బస్సు యాత్ర చేశారు. అయితే ఆ ఎన్నికల్లో టీడీపీ గెలవలేకపోయింది. 2014 ఎన్నికలకు ముందు చంద్రబాబు పాదయాత్ర చేశారు. ఆ సమయంలో జగన్మోహన్ రెడ్డి జైల్లో ఉన్నారు. జగన్ మోహన్ రెడ్డికి బదులుగా ఆయన సోదరి షర్మిల రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ పాదయాత్ర చేశారు. కానీ టీడీపీ విజయం సాధించింది. ఆ తర్వాత 2019 ఎన్నికల కోసం జగన్ పాదయాత్ర చేశారు. ఆయన ఘన విజయం సాధించారు. మళ్లీ 2024 ఎన్నికల కోసం టీడీపీ కోసం నారా లోకేష్ పాదయాత్ర చేశారు. టీడీపీ ఘన విజయం సాధించింది. అదే ట్రెండ్ ను కొనసాగిస్తూ.. రెండేళ్ల పాటు పాదయాత్ర చేయాలని జగన్ నిర్ణయించుకున్నారు.

# జిల్లాల ఫ్రీ బస్సులతో నష్టం రాదా..




ఒంగోలు, జూలై 11, ఆంధ్రప్రదేశ్ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు పదిహేనో తేదీ నుంచి అమలు కానుంది. గత ఎన్నికలకు ముందు ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలకు కల్పిస్తామని కూటమి పార్టీ నేతలు ప్రజలకు హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత ఉచిత బస్సుకు ముహూర్తం ఖరారయింది. అయితే ఉచిత బస్సు ప్రయాణం కేవలం జిల్లాలకు మాత్రమే పరిమితం చేయడంపై మహిళలు పెదవి విరుస్తున్నారు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని బస్సు సర్వీసుల్లో అమలు చేస్తుంటే, ఏపీ ప్రభుత్వం మాత్రం కేవలం జిల్లాలకే పరిమితం చేయడం ఏంటన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.. గతంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ కాదు. గత ప్రభుత్వం ఇరవై ఆరు జిల్లాలుగా చేసింది. పది ఉమ్మడి జిల్లాలను ఇరవై ఆరు జిల్లాలుగా మార్చింది. ప్రస్తుతం అవే జిల్లాలు కొనసాగుతున్నాయి. మహిళలు ఉచితంగా బస్సులో ప్రయాణం చేయాలంటే ఉమ్మడి జిల్లాలోని తమ వాళ్లు ఉన్న ప్రాంతాలకు కూడా వెళ్లేందుకు వీలులేని పరిస్థితి నెలకొంది. జిల్లాలు కుదించడంతో విస్తీర్ణం కూడా తగ్గడంతో బస్సు ప్రయాణం చేసే వారి సంఖ్య కూడా తక్కువగా ఉంటుందని ఆర్టీసీ అధికారులు అంచనా వేస్తున్నారు. దీనివల్ల ఆర్టీసీకి కాని, ప్రభుత్వానికి కానీ పెద్దగా నష్టం ఉండదు. ఉదాహరణకు ప్రకాశం జిల్లాలోని అద్దంకి బాపట్ల జిల్లాలో ఉంది. కానీ అద్దంకి ప్రజలు ఎక్కువగా ఒంగోలు వస్తుంటారు. కానీ ఒంగోలుకు అద్దంకికి చెందిన మహిళలు రావాలంటే ఉచిత ప్రయాణం కుదరదు. అంటే ప్రభుత్వానికి కూడా పెద్దగా భారం అని పించదు. బస్సుల్లో కూడా తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో మాదిరిగా రద్దీ ఉండదు. బస్సుల సంఖ్య పెద్దగా పెంచాల్సిన పని కూడా ఉండదు. ఎందుకంటే పని ఉంటేనే మహిళలు బస్సుల్లో ప్రయాణిస్తారు. ఒకవేళ జిల్లా దాటి ప్రయాణించాలంటే ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ఇక ఆటో కార్మికుల నుంచికూడా ప్రభుత్వానికి అసంతృప్తి పెద్దగా ఎదురు కాదు. ఎక్కువగా జిల్లాల్లో గ్రామాల మధ్య ఎక్కువగా షేరింగ్ ఆటోలు తిరుగుతుంటాయి. కానీ జిల్లాలో అయితే పరవాలేదు. కానీ ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఆర్టీసీ బస్సు అయినా ఒకటే..ఆటో అయినా ఒకటేనన్న ధోరణి ఆటోమేటిక్ గా కనపడుతుంది. మొత్తం మీద ఉచిత బస్సు పెద్దగా భారం లేకుండా ప్రయాణం సాగిస్తుందని అనుకోవాలి.

# ఆరోపణల ఆధారాలు చూపాలి

## లేకపోతే దాడులు తప్పవు

కాకినాడ,జక్కంపూడి కుటుంబంపై జనసేన పార్టీకి చెందిన నేతలు వివిధ మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని అవి ఆధారంతో చూపాలని లేని పక్షంలో తాము కూడా ఎదురుదాడి చేస్తామని వైసీపీ యువజన విభాగం ప్రాంతీయ కోఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ హెచ్చరించారు..గురువారం సాయంత్రం కాకినాడలో గణేష్ బంధువుల స్వగృహంలో మీడియా నిర్వహించారు. తమ కుటుంబం గురించి జనసేన పార్టీ నేతలు బెట్టింగ్ మాఫియా, భూకబ్జాలు పేకాట క్లబ్బులు నిర్వహిస్తామంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని వీటిలో ఆధారాలు చూపాలని తెలిపారు..ఓడిపోయిన గెలిచిన నిరంతరం ప్రజల్లోనే ఉంటామని తమ కుటుంబమే ఆ నియోజకవర్గాల్లో పాలన చేస్తామంటూ ధీమా వ్యక్తం చేశారు. కూటమిగా వారు గెలిచారు తప్ప వారు బలం ఏమాత్రం లేదని కూటమి ఎప్పుడు బద్దలు అవుతుందో తెలియని అయోమయ స్థితిలో ఆ పార్టీలకు చెందిన నాయకులు ఉన్నారని విమర్శించారు...

# అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా టిడ్కో భవనాలు..

కాకినాడ, జూలై 11, కాంద్రకోట గుర్తుంది కదా... గ్రామంలో అదృశ్య శక్తి తిరుగుతుందంటూ తీవ్ర అలజడి రేగడంతో నెల రోజుల పాటు ఆ గ్రామస్తులు కంటిమీద కునుకులేకుండా ఉన్నారు. అదిగో దెయ్యం అంటే ఇదిగో దెయ్యం అంటూ ఆగ్రామంలో తీవ్ర భయాందోళనల మధ్య ఎవ్వరిని కదిపినా భయపడుతూ దెయ్యం గురించి చెప్పిన వారే కనిపించారు. బోడసకుర్రు టిడ్కో భవనాల సముదాయం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా నిలుస్తోందని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఫ్లాట్లు పొందిన వారిలో చాలా మందికి సొంత ఇళ్లు ఉన్నందున ఇక్కడకు వచ్చి నివాసం ఉండడం లేదని, అయితే వారు అద్దెలకు ఇవ్వడంతో కొంత మంది ఈ భవనాల్లో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని, అలాగే ఇక్కడ పలు దొంగతనాలు కూడా జరుగుతున్నాయని, రాత్రి వేళల్లో అపరిచిత వ్యక్తులు కూడా ఇక్కడకు వస్తున్నారని అంటున్నారు.. అయితే దెయ్యం తిరుగుతుందన్న పుకార్లు కొందరు సృష్టించినవా లేక నిజంగా అదృశ్య శక్తి తిరుగుతుందా అన్నది తేలాల్సి ఉంది. అక్కడ లక్షల రూపాయలు ఖర్చుచేసి యజ్ఞాలు చేశారు. జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు వచ్చి ఇవి అపోహ మాత్రమే అంటూ మూఢనమ్మకాలను నమ్మవద్దు అంటూ అవగాహన కల్పించారు.. అక్కడ సద్గుమనిగింది.. ఇప్పుడు అటువంటి పరిస్థితే ఓ గ్రామంలో నెలకొంటోంది. రాత్రి అయితే చాలు బయటకు వచ్చేందుకు చాలా భయపడిపోతున్నారు. బాబోయ్ దెయ్యం తిరుగుతుందంటూ బెంబేలెత్తిపోతున్నారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో వైనతేయకు ఆనుకుని ఉన్న గ్రామమే బోడసకుర్రు.. ఇది 216 జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న గ్రామం కాగా ఈ గ్రామంలో అమలాపురం పట్టణంలో ఇళ్లు లేని వారి కోసం 2016లో టిడ్కో భవనాలు నిర్మించింది అప్పటి ప్రభుత్వం.. ఈ భవనాలు నిర్మాణాలు పూర్తి అయిన లబ్ధిదారులకు ఇవ్వని క్రమంలో కోవిడ్ సమయంలో ఐసోలేషన్ వార్డులుగా ఈ భవనాలను ఆరోగ్యశాఖ ద్వారా వినియోగించారు. అప్పట్లో కోనసీమవ్యాప్తంగా కోవిడ్ బారిన పడి ఐసోలేషన్‌లో ఉండాల్సిన వారిని ఇక్కడికే తరలించి వారికి భోజన, వైద్య సదుపాయాలు కల్పించింది అప్పటి ప్రభుత్వం.. ఆ తరువాత వీటిని లబ్ధిదారులకు అందించింది. అప్పటి నుంచి ఈ టిడ్కో భవనాల్లో ఫ్లాట్‌లు దక్కించుకున్న వారు చాలా మంది అక్కడే నివాసం ఉంటున్నారు. ప్రస్తుతం ఇదో చిన్న గ్రామంగా ఉన్న పరిస్థితి కనిపిస్తోంది. ఇక్కడ దాదాపు 1000కుపైగా కుటుంబాలు నివసిస్తున్నాయి. అయితే గత కొన్ని రోజులుగా ఈ టిడ్కో భవనాల సముదాయంలో దెయ్యం తిరుగుతందన్న పుకార్లు షికార్లు చేస్తున్నాయి. రాత్రి అయితే చాలు ఒంటరిగా బయటకు వచ్చేందుకు తీవ్ర భయపడిపోతున్నారట. టిడ్కో భవనాల్లో దెయ్యం తిరుగుతుందన్న ప్రచారాన్ని అందులో నివసిస్తున్న వారే కొందరు కొట్టి పడేస్తున్నారు. తాము ఇక్కడే ఉంటున్నామని, అర్ధరాత్రిళ్లు ఇంటికి ఒంటరిగా వస్తున్న సందార్భలు చాలానే ఉంటాయని, అయితే అవేమీ ఇక్కడ కనిపించలేదన్నారు ఇక్కడే నివాసం ఉంటున్న బీఎస్పీ నాయకుడు వడ్డి వీరాస్వామి.. తాను ఇటీవలే అమావాస్య రోజున ఒంటరిగా ఈ ప్రాంతం అంతా కూడా తిరిగానని, అయితే తనకు దెయ్యం కనపడ్డది లేదన్నారు. దెయ్యం ఉంటే కొంతమందికి కనిపిస్తుందన్న వాదన నిజం అయ్యేలా తనకు కనిపించాలి కదా అంటూ ప్రశ్నిస్తున్నారు.. అయితే ఇక్కడే నివసిస్తున్న కొందరు అయితే రాత్రి వేళల్లో దెయ్యం అరుపులు వినిపిస్తున్నాయని, దెయ్యం తిరుగుతున్న ఆనవాళ్లు తమకు కనిపించాయని ధీమాగా చెబుతున్నారు..

# మళ్లీ అమల్లోకి అంబేద్కర్ ఓవర్ సీస్ పథకం

నెల్లూరు, జూలై 11,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులకు శుభవార్త తెలిపింది. 'అంబేద్కర్ విదేశీ విద్యా నిధి' పథకాన్ని పునరుద్ధరించనున్నట్లు మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి ప్రకటించారు. ఎన్నికల హామీ మేరకు, త్వరలోనే నియమాలు రూపొందించి, ఎక్కువ మంది విద్యార్థులకు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోనున్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం ఈ పథకం కింద రూ.364 కోట్లు ఖర్చు చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించనున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులకు తీపికబురు చెప్పింది.. మరో పథకాన్ని అమలు చేసేందుకు సిద్ధమైంది.. ఈ మేరకు మంత్రి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి కీలక ప్రకటన చేశారు. 'అంబేద్కర్ విదేశీ విద్య పథకం (అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి)' పునరుద్ధరిస్తామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు, త్వరలోనే దీనికి సంబంధించిన నియమాలను రూపొందించాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా ఎక్కువ మంది విద్యార్థులకు లబ్ధి చేకూరేలా చూడాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఈ మేరకు మంత్రి స్వామి విదేశీ విద్యకు సంబంధించి సమావేశాలు నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.గత టీడీపీ ప్రభుత్వం 2016లో ఈ పథకాన్ని ప్రారంభించింది.. అప్పుడు 4,923 మంది విద్యార్థులకు రూ.364 కోట్లు ఖర్చు చేశారు. ఏ యూనివర్సిటీలో సీటు వచ్చినా ఈ పథకం వర్తించేది. గత ప్రభుత్వ హయాంలో ఈ పథకం అమలులో మార్పులు చేశారు.. ఈ మేరకు ఖీ ర్యాంకింగ్స్‌లో 200లోపు ఉన్న యూనివర్సిటీల్లో సీటు పొందిన వారికే ఈ ఫథకాన్ని అమలు చేసిన సంగతి తెలిసిందే. అయితే 2024 ఎన్నికల సమయంలో కూటమి మేనిఫెస్టోలో విదేశీ విద్య పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చింది. ఈ మేరకు అధికారులు ఈ పథకం అమలుపై కసరత్తు చేస్తున్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఉన్నట్లుగానే ఎక్కువమంది విద్యార్థులు విదేశాల్లో చదువుకునేందుకు అవకాశం కల్పించాలని భావిస్తున్నారు. గత ప్రభుత్వం పెట్టిన కఠిన నిబంధనలను తొలగించి.. ఎక్కువ మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు అర్హత వచ్చేలా కొత్త మార్గదర్శకాలను రూపొందించనున్నారు. ప్రతి ఏడాది జులై, నవంబర్ నెలల్లో దరఖాస్తులు స్వీకరించాలని భావిస్తున్నారు.ఈ విదేశీ విద్య పథకం కింద.. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.25 లక్షలు, బీసీ, మైనారిటీలకు రూ.20 లక్షలు, ఈబీసీ, కాపు విద్యార్థులకు రూ.15 లక్షలు రూపాయలు చొప్పున అందించాలని భావిస్తున్నారు. అయితే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అదనంగా నిర్వహణ ఖర్చుల కోసం మరో రూ.5 లక్షలు ఇవ్వాలని సూచించారు. పీజీ, పీహెచ్‌డీ, ఎంబీబీఎస్ కోర్సులు చేసే విద్యార్థులకు కూడా ఈ పథకాన్ని అమలు చేసే ఆలోచనలో ఉన్నారు.

# సెప్టెంబర్ 24 నుంచి బ్రహ్మోత్సవాలు

తిరుమల, జూలై 11, తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు రంగం సిద్ధమవుతోంది. సెప్టెంబర్ నెలలో తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో టీటీడీ ఏఈవో వెంకయ్య చౌదరి శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. సెప్టెంబర్ 28న గరుడ వాహన సేవ నిర్వహించనున్నారు. ఈ క్రమంలో అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేసి శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు నిర్దేశిత సమయంలో పూర్తయ్యేలా చూడాలని టీటీడీ ఏఈవో ఆదేశించారుతిరుమల శ్రీవారి భక్తులకు ముఖ్య గమనిక. తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ నెలలో జరగనున్నాయి. సెప్టెంబర్ 24 నుంచి.అక్టోబర్ 2వ తేదీ వరకూ తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై టీటీడీ ఏఈవో వెంకయ్య చౌదరి గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు నిర్దేశిత సమయంలోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 16వ తేదీ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు. సెప్టెంబర్ 23వ తేదీ శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరుగుతుంది. సెప్టెంబర్ 24న ధ్వజారోహణం ఉంటుంది.బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వాహన సేవలు నిర్వహిస్తారు. ఇక తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలలో ముఖ్యమైన గరుడ వాహన సేవను సెప్టెంబర్ 28వ తేదీ జరగనుంది. అక్టోబర్ ఒకటో తేదీ రథోత్సవం నిర్వహిస్తారు. అక్టోబర్ రెండో తేదీ చక్రస్నానంతో తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. మరోవైపు బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకుని తిరుమల తిరుపతి దేవస్థానం.. ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయనుంది. అలాగే , దివ్యాంగులు, వృద్ధులు, చంటి పిల్లల తల్లిదండ్రులు, ఎన్ఆర్ఐ, దాతల దర్శనాలు కూడా రద్దు చేస్తారు.బ్రహ్మోత్సవాల సమయంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని.. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని టీటీడీ ఏఈవో అధికారులను ఆదేశించారు. క్యూలైన్లు, మాడ వీధుల్లోని గ్యాలరీలు, ముఖ్యమైన చోట్లు శ్రీవారి భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్యాలరీల్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని.. తిరుమలలో ఆకర్షణీయంగా విద్యుత్ అలంకరణలు, ఫల, పుష్ప ప్రదర్శన ఏర్పాటు చేయాలని వెంకయ్య చౌదరి ఆదేశించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా లడ్డూలు నిల్వ ఉంచుకోవాలని ఆదేశించారు. అలాగే గరుడ వాహన సేవ సందర్భంగా తిరుమల కొండపైకి వాహనాల రాకపోకలపైనా చర్యలు చేపట్టాలని సూచించారు

# ఆ ఐదుగురిపై వేటు ఖాయమా...

విజయవాడ, జూలై 11,ఏపీ క్యాబినెట్లో మార్పులు తప్పవా? ఓ ఐదుగురు మంత్రుల ఉద్వాసన తప్పదా? వారిపై సీఎం చంద్రబాబు ఆగ్రహంగా ఉన్నారా? వారి పనితీరు మారడం లేదా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు అలానే ఉన్నాయి. నిన్న జరిగిన క్యాబినెట్ భేటీలో చంద్రబాబు మంత్రుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. పదే పదే పని తీరు మార్చుకోవాలని సూచించినా.. కొందరి తీరు మారకపోవడంపై ఆయన తీవ్ర అసహనంతో ఉన్నట్లు సమాచారం. రోజులు లెక్కబెట్టుకోవాలని.. మీ స్థానంలో కొత్త మంత్రులు వస్తారంటూ ఆయన తీవ్ర హెచ్చరికలు జారీ చేసినట్లు ప్రచారం సాగుతోంది. ఓ ఐదుగురిపై తప్పకుండా వేటు వేస్తారని టాక్ ప్రారంభం అయ్యింది.ప్రస్తుతం ఏపీ క్యాబినెట్లో ఒక మంత్రి పదవి ఖాళీగా ఉంది. మిగతా 24 మంది మంత్రుల్లో.. జనసేన నుంచి ముగ్గురు.. బిజెపి నుంచి ఒకరు ఉన్నారు.. టిడిపి నుంచి 19 మంది మంత్రి పదవులు నిర్వర్తిస్తున్నారు. అయితే మెగా బ్రదర్ నాగబాబునుక్యాబినెట్ లోకి తీసుకుంటామని సీఎం చంద్రబాబు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే నాగబాబు ఎమ్మెల్సీ అయ్యారు. ఆయనను మంత్రివర్గంలోకి తీసుకోవడం ఖాయంగా తేలింది. మరోవైపు మరో పదవిని బిజెపి కోరుతోంది. ఇంకోవైపు ఓ ముగ్గురు మంత్రుల పనితీరు బాగాలేదు. మరో ఇద్దరి తీరుపై ఫిర్యాదులు వస్తున్నాయి. దీంతో ఐదుగురిని తొలగించి మంత్రి వర్గాన్ని విస్తరిస్తారని ప్రచారం నడుస్తోంది.ముఖ్యంగా ఉత్తరాంధ్రకు చెందిన ఓ మంత్రి విషయంలో సీఎం చంద్రబాబు అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం సాగుతోంది.

# స్పోర్ట్స్ న్యూస్

## జో రూట్ రికార్డు సెంచరీ.. శతక వీరుడిని బౌల్డ్ చేసిన బుమ్రా




లండన్: లార్డ్స్ మైదానంలో భారత్‌తో జరుగుతున్న మూడో టెస్ట్ మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఆటగాడు జో రూట్ సెంచరీ సాధించాడు. రెండో రోజు ఆట ప్రారంభమైన వెంటనే రూట్ మూడంకెల స్కోర్‌ను దాటాడు. బుమ్రా వేసిన మొదటి బంతిని బౌండరీగా మలిచిన రూట్.. సెంచరీ సాధించడంతో పాటు అరుదైన రికార్డును సొంతం చేసుకున్నాడు. టెస్టుల్లో అత్యధిక సెంచరీలు చేసిన ఆటగాళ్ల జాబితాలో టాప్-5లోకి దూసుకెళ్లాడు. ఈ క్రమంలో రాహుల్ ద్రవిడ్, స్టీవ్ స్మిత్‌ను రూట్ అధిగమించాడు. ఈ సెంచరీతో టెస్టుల్లో రూట్ 37 సెంచరీలు సాధించాడు. రూట్ కంటే ముందు ఈ జాబితాలో టాప్ నుంచి సచిన్ టెండూల్కర్ 51, జాక్వెస్ కల్లిస్ 45, రికి పాంటింగ్ 41, కుమార సంగక్కరా 38 ఉన్నారు.ఇక రూట్ సెంచరీతో పెరిగిన ఇంగ్లండ్ జోరుకు బుమ్రా బ్రేక్ వేశాడు. 86వ ఓవర్ రెండో బంతికి ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్(44)ని క్లీన్ బౌల్డ్ చేశాడు. అనంతరం బ్యాటింగ్‌కి వచ్చిన జెమీ స్మిత్ సిరాజ్ బౌలింగ్‌లో బౌండరీ సాధించి టెస్ట్ కెరీర్‌లో వెయ్యి పరుగుల మైలురాయిని చేరుకున్నాడు. అంతేకాక.. అత్యంత తక్కువ ఇన్నింగ్స్‌లో ఈ రికార్డు సాధించిన వికెట్ కీపర్‌గా క్వింటన్ డికాక్ రికార్డును (21 ఇన్నింగ్స్) సమయం చేశాడు. ఆ తర్వాత బుమ్రా వేసిన 88వ ఓవర్ తొలి బంతికి రూట్(104) క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఆ తర్వాతి బంతికే వోక్స్ (0) జురెల్‌కి క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు. దీంతో 88 ఓవర్లు ముగిసేసరికి ఇంగ్లండ్ 7 వికెట్ల నష్టానికి 271 పరుగులు చేసింది. క్రీజ్‌లో జేమీ స్మిత్ (10), బ్రైడాన్ కార్స్ (0) ఉన్నారు.

## లార్డ్స్‌లో నిప్పులు చెరుగుతున్న బుమ్రా.. ఏడు వికెట్లు కోల్పోయిన ఇంగ్లండ్




లార్డ్స్ టెస్టులో భారత ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా (4-58) నిప్పులు చెరుగుతున్నాడు. రెండో రోజు తొలి సెషన్‌లో అతడి ధాటికి ఇంగ్లండ్ మిడిలార్డర్ బ్యాటర్లు డగౌట్‌కు క్యూ కట్టారు. రెండో కొత్త బంతితో చెమటలు పట్టించిన బుమ్రా.. బెన్ స్టోక్స్(44)ను బౌల్డ్ చేసి ఐదో వికెట్ భాగస్వామ్యాన్ని విడదీశాడు. ఆ కాసేపటికే సెంచరీ వీరుడు జో రూట్(104)ను సైతం క్లీన్‌బౌల్డ్ చేసి ఆతిథ్య జట్టును గట్టి దెబ్బకొట్టాడీ స్పీడ్‌స్టర్.స్వల్ప వ్యవధిలో రెండు వికెట్లు పడిన షాక్ నుంచి తేరుకోకముందే క్రిస్ వోక్స్(0) వికెట్ సాధించి ఇంగ్లండ్‌ను ఆలౌట్ అంచున నిలిపాడు బుమ్రా. ప్రస్తుతం జేమీ స్మిత్ (33 నాటౌట్), బ్రాండన్ కార్సే(11 నాటౌట్)లు క్రీజులో ఉన్నారు. తొలి సెషన్‌లో డ్రింక్స్ బ్రేక్ సమయానికి స్టోక్స్ బృందం 7 వికెట్ల నష్టానికి 307 పరుగులు చేసింది.భారత బౌలర్ల ధాటికి బజ్ బాల్ ఆటను వదిలేసిన ఇంగ్లండ్ మూడో టెస్టులో మరింత కష్టాల్లో పడింది. ఓవర్ నైట్ స్కోర్ 251/4తో తో రెండో రోజు ఇన్నింగ్స్ ఆరంభించిన ఇంగ్లండ్ చూస్తుండగానే మూడు వికెట్లు కోల్పోయింది. తొలి సెషన్‌లో కొత్త బంతితో ప్రమాదకరంగా కనిపించిన బుమ్రా.. ఆతిథ్య జట్టు మిడిలార్డర్‌ను కకావికలం చేశాడు. బెన్ స్టోక్స్‌ను సూపర్ బంతితో బౌల్డ్ చేసిన ఈ యార్కర్ కింగ్.. సెంచరీతో ఇంగ్లండ్‌ను ఆదుకున్న జో రూట్‌ను క్లీన్ బౌల్డ్ చేసి భారత శిబిరంలో సంబురం నింపాడు. ఆ తర్వాత వచ్చిన క్రిస్ వోక్స్‌ను డకౌట్‌గా వెనక్కి పంపి స్టోక్స్ సేన భారీ స్కోర్ ఆశలపై నీళ్లు చల్లాడు బుమ్రా.

## జో రూట్ రికార్డు సెంచరీ.. శతక వీరుడిని బౌల్డ్ చేసిన బుమ్రా




లండన్: లార్డ్స్ మైదానంలో భారత్‌తో జరుగుతున్న మూడో టెస్ట్ మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఆటగాడు జో రూట్ సెంచరీ సాధించాడు. రెండో రోజు ఆట ప్రారంభమైన వెంటనే రూట్ మూడంకెల స్కోర్‌ను దాటాడు. బుమ్రా వేసిన మొదటి బంతిని బౌండరీగా మలిచిన రూట్.. సెంచరీ సాధించడంతో పాటు అరుదైన రికార్డును సొంతం చేసుకున్నాడు. టెస్టుల్లో అత్యధిక సెంచరీలు చేసిన ఆటగాళ్ల జాబితాలో టాప్-5లోకి దూసుకెళ్లాడు. ఈ క్రమంలో రాహుల్ ద్రవిడ్, స్టీవ్ స్మిత్‌ను రూట్ అధిగమించాడు. ఈ సెంచరీతో టెస్టుల్లో రూట్ 37 సెంచరీలు సాధించాడు. రూట్ కంటే ముందు ఈ జాబితాలో టాప్ నుంచి సచిన్ టెండూల్కర్ 51, జాక్వెస్ కల్లిస్ 45, రికి పాంటింగ్ 41, కుమార సంగక్కరా 38 ఉన్నారు.ఇక రూట్ సెంచరీతో పెరిగిన ఇంగ్లండ్ జోరుకు బుమ్రా బ్రేక్ వేశాడు. 86వ ఓవర్ రెండో బంతికి ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్(44)ని క్లీన్ బౌల్డ్ చేశాడు. అనంతరం బ్యాటింగ్‌కి వచ్చిన జెమీ స్మిత్ సిరాజ్ బౌలింగ్‌లో బౌండరీ సాధించి టెస్ట్ కెరీర్‌లో వెయ్యి పరుగుల మైలురాయిని చేరుకున్నాడు. అంతేకాక.. అత్యంత తక్కువ ఇన్నింగ్స్‌లో ఈ రికార్డు సాధించిన వికెట్ కీపర్‌గా క్వింటన్ డికాక్ రికార్డును (21 ఇన్నింగ్స్) సమయం చేశాడు. ఆ తర్వాత బుమ్రా వేసిన 88వ ఓవర్ తొలి బంతికి రూట్(104) క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఆ తర్వాతి బంతికే వోక్స్ (0) జురెల్‌కి క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు. దీంతో 88 ఓవర్లు ముగిసేసరికి ఇంగ్లండ్ 7 వికెట్ల నష్టానికి 271 పరుగులు చేసింది. క్రీజ్‌లో జేమీ స్మిత్ (10), బ్రైడాన్ కార్స్ (0) ఉన్నారు.

## టెస్టుల్లో జో రూట్ 37వ సెంచరీ.. బుమ్రా బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్




లార్డ్స్: భారత్‌తో జరుగుతున్న మూడవ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ బ్యాటర్ జో రూట్ సెంచరీ చేశాడు. 99 పరుగుల వద్ద రెండో రోజు బ్యాటింగ్ ప్రారంభించిన రూట్ తొలి బంతికే బౌండరీ కొట్టి సెంచరీ మార్క్ దాటేశాడు. టెస్టుల్లో అతనికి ఇది 37వ సెంచరీ కావడం విశేషం. చాలా ఓపికగా రూట్ ఈ ఇన్నింగ్స్ ఆడాడు. 192 బంతుల్లో అతను శతకాన్ని పూర్తి చేశాడు. టెస్టుల్లో అత్యధిక సంఖ్యలో సెంచరీలు చేసిన బ్యాటర్లలో జో రూట్ అయిదో స్థానంలో నిలిచాడు. సచిన్ టెండూల్కర్ 51, జాక్ కాలిస్ 45, పాంటింగ్ 41, సంగక్కర 38 సెంచరీలు చేశారు. రాహుల్ ద్రావిడ్, స్టీవ్ స్మిత్‌లు 36 సెంచరీలతో ఆరో స్థానంలో ఉన్నారు.జో రూట్ సెంచరీలో 10 బౌండరీలు ఉన్నాయి. లార్డ్స్ మైదానంలో అతను ఇప్పటి వరకు 23 టెస్టులు ఆడాడు. ఆ పిచ్‌పై అతనికి ఇది 8వ సెంచరీ. ఇండియాపై జో రూట్ ఇప్పటి వరకు టెస్టుల్లో 11 సెంచరీలు చేశాడు. ఆస్ట్రేలియా బ్యాటర్ స్టీవ్ స్మిత్ కూడా ఇండియాపై టెస్టుల్లో 11 సెంచరీలు చేశాడు.లార్డ్స్ టెస్టు ఫస్ట్ ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ ఆరు వికెట్లు కోల్పోయింది. బెన్ స్టోక్స్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. బుమ్రా బౌలింగ్‌లో వికెట్‌ను సమర్పించుకున్నాడు. అయిదో వికెట్‌కు రూట్, స్టోక్స్ మధ్య 88 రన్స్ భాగస్వామ్యం ఏర్పడింది. సెంచరీ హీరో రూట్‌ను క్లీన్‌బౌల్డ్ చేశాడు బుమ్రా. తాజా సమాచారం ప్రకారం ఇంగ్లండ్ 87.1 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 271 రన్స్ చేసింది.

## నితీశ్ బౌలింగ్ చూసి సర్‌ప్రైజ్ అయ్యా: అనిల్ కుంబ్లే



ఇంగ్లండ్‌తో లార్డ్స్ మైదానంలో వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్ మ్యాచ్‌లో నితీశ్ కుమార్ రెడ్డి అద్భుతంగా బౌలింగ్ చేశాడు. స్టార్ పేసర్లు వికెట్లు తీసేందుకు ఇబ్బంది పడుతున్న సమయంలో ఓపెనర్లు ఇద్దరిని ఔట్ చేసి ఇంగ్లండ్‌కు షాక్ ఇచ్చాడు. ఈ సందర్భంగా నితీశ్‌పై ప్రశంసల వర్షం కురుస్తోంది. తాజాగా స్పిన్ దిగ్గజం అనిల్ కుంబ్లే.. నితీశ్‌ని పొగడ్తలతో ముంచెత్తారు. నితీశ్‌కు మరిన్ని అవకాశాలు ఇవ్వాలని ఆయన అన్నారు."లార్డ్స్‌లో తొలి రోజు నితీశ్ బౌలింగ్ చూసి సర్‌ప్రైజ్ అయ్యాను. నిలకడగా.. సరైన ప్రాంతంలో బౌలింగ్ చేశాడు. తొలి వికెట్ గిఫ్ట్‌గా అనిపించినా.. రెండో వికెట్‌ను సూపర్ డెలివరితో రాబట్టాడు. జాక్ క్రాలీని చక్కటి బంతితో పెవిలియన్ చేర్చాడు. నితీశ్ ఫిట్‌నెస్ సూపర్. తొలి రోజు 14 ఓవర్లు వేశాడు. ఇంకా వేయగలడు. కుర్రాడు కావడంతో నియంత్రణతో బౌలింగ్ చేశాడు. ఆసీస్ సిరీస్‌లో అందరి దృష్టిని ఆకర్షించాడు. ఆ సిరీస్‌లో ఎక్కువ వికెట్లు తీయకపోయినా.. భాగస్వామ్యాలను విడదీసేలా బౌలింగ్ చేసే సత్తా ఉందని నిరూపించుకున్నాడు. ఫీల్డింగ్‌లోనూ చురుగ్గా ఉంటాడు. అందుకే అతనిపై వేటు వేయడం, పక్కన పెట్టడం వంటివి చేయద్దు ఇంకా అవకాశాలు ఇవ్వాలి" అని కుంబ్లే అన్నారు.

## మా దేశానికి రండి.. పరిమిత ఓవర్ల సిరీస్‌ల కోసం బీసీసీఐకి శ్రీలంక విజ్ఞప్తి!

ముంబై : బంగ్లాదేశ్‌తో ఆగస్టులో జరగాల్సిన పరిమిత ఓవర్ల సిరీస్‌లు రద్దైన నేపథ్యంలో భారత క్రికెట్ జట్టు తమ దేశానికి రావాలని శ్రీలంక క్రికెట్ (ఎస్‌ఎల్‌సీ) బీసీసీఐని కోరింది. అదే ఆగస్టులో మూడు వన్డేలు, మూడు టీ20లు ఆడేందుకు శ్రీలంక పర్యటనకు రావాలని ఎస్‌ఎల్‌సీ.. బీసీసీఐకి లేఖ రాసినట్టు బోర్డు వర్గాల వినికిడి.దీనిపై బోర్డు ఇంకా స్పందించలేదు. ఒకవేళ బీసీసీఐ గనక ఈ ప్రతిపాదనకు సరే అంటే.. అభిమానులు భారత క్రికెట్ దిగ్గజాలైన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆటను వీక్షించే అవకాశం ఉంటుంది.



# ఈ హెల్త్ బెనిఫిట్స్ తెలిస్తే గోరింటాకు వెతికి తెచ్చుకుని మరీ పెట్టుకుంటారు



గోరింటాకు... వర్షాకాలం వచ్చిందంటే ఆషాడ, శ్రావణ మాసంలో మహిళలు పోటీ పడి పెట్టుకుంటూ ఉంటారు. అసలు గోరింటాకుతో కలిగే ప్రయోజనాలు ఏమిటి? ఈ మాసాలలో ప్రత్యేకంగా గోరింటాకు పెట్టుకోవడం వల్ల ఎటువంటి ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి అనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. గోరింటాకు.. ఆరోగ్య ప్రయోజనాలు గోరింటాకు ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలను చేకూరుస్తుంది. గోరింటాకు ఒక సహజసిద్ధమైన కూలింగ్ ఏజెంట్ లా పనిచేస్తుంది. ఈ సీజన్లో వచ్చే సీజనల్ ఇన్ఫెక్షన్ల నుండి జ్వరం, జలుబు, దగ్గు తదితర రోగాల నుంచి మనల్ని కాపాడడానికి దోహదం చేస్తుంది. మన శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడానికి, రక్త ప్రసరణను మెరుగుపరచడానికి, శరీరం యొక్క వేడిని తగ్గించడానికి గోరింటాకు ఎంతో బాగా దోహదం చేస్తుంది. గోరింటాకుతో గుండెకు ఆరోగ్యం గోరింటాకు లో ఉండే సమ్మేళనాలు మన శరీరంలో రోగనిరోధక శక్తిని బాగా పెంచుతాయి. గోరింటాకు రక్తప్రసరణను మెరుగు పరచడంతో పాటు, గుండె ఆరోగ్యాన్ని కూడా మనకు మెరుగు చేస్తుంది. ఇక చర్మ ఆరోగ్యానికి కూడా గోరింటాకు ఎంతో బాగా దోహదం చేస్తుంది. చర్మంపై వచ్చే దురదలు, దద్దుర్లు వంటి చర్మ సమస్యలకు కూడా గోరింటాకు ఒక చక్కని పరిష్కారం. ఇన్ఫెక్షన్ ల నుండి కాపాడే గోరింటాకు జుట్టు ఆరోగ్యాన్ని కాపాడడంలోనూ, జుట్టు బలంగా పెరగడంలోనూ, జుట్టు రాలిపోయే సమస్య నుంచి విముక్తి కల్పించడంలోనూ గోరింటాకుకి ప్రత్యేకమైన స్థానం ఉంది. వర్షాకాలంలో కాళ్లు, చేతులు ఎక్కువగా నీళ్లలో ఉ ండడం వల్ల కాళ్లకు చేతులకు ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉంటుంది. అటువంటి చోట గోరింటాకు చాలా బాగా పనిచేస్తుంది. గోరింటాకు అరికాళ్ళ మంటను తగ్గిస్తుంది. కీళ్ల నొప్పులు ఉన్నవారికి గోరింటాకును రాయడం వల్ల కీళ్లనొప్పుల నుండి వారికి ఉపశమనం లభిస్తుంది. చేతులు, కాళ్ల నరాలకు చల్లదనం గోరింటాకు విత్తనాలకు విరోచనాలను తగ్గించే శక్తి ఉంది. తలనొప్పితో బాధపడేవారు మాడుకు గోరింటాకును పట్టించడం వల్ల వారికి తలనొప్పి నుండి ఉపశమనం కలుగుతుంది. చేతులు, కాళ్లకు గోరింటాకు పెట్టుకోవడం వల్ల గోరింటాకు చేతులు, కాళ్ల నరాలకు చల్లదనాన్ని ఇచ్చి శరీరం రిలాక్స్ అవ్వడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. గోరింటాకుతో లివర్ ఆరోగ్యం గోరింటాకు బెరడును లేదా ఆకులను నీళ్లలో నానబెట్టి దానిని తాగినట్లయితే అది మన లివర్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. గోరింటాకు నమలడం వల్ల చిగుళ్ల వ్యాధి తగ్గుతుంది. నోటిపూతకు కూడా గోరింటాకు ఒక చక్కని పరిష్కారం.

## యాంటీ బయాటిక్స్ అధికంగా వాడుతున్నారా? పొంచి ఉన్న పెను ప్రమాదం

యాంటీబయాటిక్స్.. మన ఆరోగ్యానికి అత్యంత ప్రమాదంగా మారుతున్న టువంటి పరిస్థితి ఉంది. ముఖ్యంగా గ్రామాలలో యాంటీబయాటిక్స్ వినియోగం అధికంగా ఉండడం ఆందోళన కలిగిస్తుంది. చిన్నచిన్న అనారోగ్యాలకు సైతం యాంటీ బయాటిక్స్ వినియోగించడం గ్రామాలలో ప్రధానంగా కనిపిస్తుంది. యాంటీ బయాటిక్స్ వాడకం గురించి గ్రామాలలో సరైన అవగాహన లేకపోవడం కారణంగా, ప్రజలు వాటి గురించి తెలియక విపరీతంగా వినియోగిస్తున్నారు. విచ్చలవిడిగా యాంటీ బయాటిక్స్ వాడకం



అంతేకాదు జలుబు, దగ్గు, జ్వరం వంటి చిన్న చిన్న అనారోగ్య సమస్యలకు కూడా యాంటీబయాటిక్స్ ను ఉపయోగిస్తే త్వరగా ఉపశమనం కలుగుతుందని భావించి వాటిని వాడుతున్నారు. ఇంకా కొన్ని గ్రామాలలో ఇప్పటికీ సరైన వైద్య సహాయం లేకపోవడం వల్ల మెడికల్ షాపులలో అడిగి యాంటీబయాటిక్స్ కొనుగోలు చేసి వాటిని వినియోగిస్తున్న పరిస్థితులు ప్రస్తుతం గ్రామాలలో ఉన్నాయి. అయితే ఇది ఏమాత్రం మంచిది కాదని వైద్య నిపుణులు చెబుతున్నారు. యాంటీ బయాటిక్స్ రెసిస్టెన్స్ సమస్య వీటివల్ల అనేక దుష్ప్రభావాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. విపరీతంగా యాంటీబయాటిక్స్ వాడటం వల్ల బాక్టీరియా అభివృద్ధి చెందినప్పుడు యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ సంభవిస్తుంది, ఫలితంగా మనం వాడిన మందులు ప్రభావవంతంగా ఉండవు. గ్రామీణ ప్రాంతాలలో, ఇది యాంటీబయాటిక్స్ అధిక వినియోగం ఒక ముఖ్యమైన సమస్యగా మారుతోంది. ఈ ప్రాంతాలలోని అనేక మంది ప్రజలు ప్రిస్క్రిప్షన్‌ల లేకుండా స్థానిక ఫార్మసీలపై ఆధారపడి ఇష్టారాజ్యంగా యాంటీబయాటిక్స్ వాడటం వల్ల ఇది రెసిస్టెన్స్ ప్రమాదాన్ని పెంచుతుంది. యాంటీబయాటిక్స్ సైడ్ ఎఫెక్ట్స్ యాంటీబయాటిక్స్ వినియోగం వల్ల అనేక దుష్ప్రభావాలు కూడా కలుగుతాయి. కొన్ని రకాల యాంటీబయాటిక్స్ సైడ్ ఎఫెక్ట్స్ కు కారణమవుతాయి. వాంతులు, విరోచనాలు, వికారం, ఎలర్జీ వంటి ఇతర సమస్యలకు కూడా కారణమవుతాయి. ఇక అవసరం లేనప్పుడు యాంటీబయాటిక్స్ వాడడం అనవసరమైన ఆరోగ్య సమస్యలకు కారణమవుతుంది. నిజంగా అవసరం అయినప్పుడు యాంటీబయాటిక్స్ సరిగా పనిచేయని పరిస్థితి వస్తుంది. ఇది అనవసరమైన వైద్య ఖర్చులకు కారణంగా మారుతుంది. గ్రామాల్లో యాంటీ బయాటిక్స్ వాడకం తగ్గించేలా ఇలా చెయ్యాలి ముఖ్యంగా గ్రామాలలో ఉన్నటువంటి ఈ సమస్యను తగ్గించడానికి గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజలను యాంటీబయాటిక్స్ వాడకం విషయంలో చైతన్యవంతుల్ని చేయాలి. అంతేకాదు గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలను మెరుగుపరిచి, మెడికల్ షాపులలో నేరుగా మందులు ఇచ్చే విధానాన్ని అరికట్టాలి. వైద్య సలహా లేకుండా యాంటీబయాటిక్స్ వాడకుండా నిరోధించేలా చర్యలు తీసుకోవాలి.

## రెడ్ వైన్ తో ఆరోగ్య ప్రయోజనాలు - ఎంత సేవించాలి..!?

రెడ్ వైన్. ఈ మధ్య కాలంలో ఆరోగ్య పరమైన అంశాల్లో తరచూ ఈ రెడ్ వైన్ గురించి ప్రస్తావన వస్తోంది. రెడ్ వైన్ పరిమితంగా తీసుకోటం ద్వారా ఆరోగ్య పరమైన ప్రయోజనాలు ఉన్నాయని పరిశోధనలు చెప్పటమే ఇందుకు ప్రధాన కారణం. రెడ్ వైన్‌లో మన శరీరానికి ఉపయోగపడే అనేక సమ్మేళనాలు ఉంటాయి. తద్వారా ఆరోగ్య పరమన ప్రయోజనాలు అందుతాయి. అయితే, అసలు ఈ రెడ్ వైన్ ఎప్పుడు తీసుకోవాలి..ఎంత మోతాదులో తీసుకోవాలనేది కీలక అంశం. రెడ్ వైన్‌లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా రెస్వెరెట్రాల్, ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. అలాగే కాటెకిన్స్, ప్రో ఆంథో సయనైడిన్స్ కూడా రెడ్ వైన్‌లో ఉంటాయి.



ఇవన్నీ ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారిస్తుంది. వైన్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు అయిన రెస్వెరెట్రాల్, పాలిఫినాల్స్ రక్త నాళాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతోపాటు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గేట్లు చేస్తాయి. ఫలితంగా రక్త నాళాల్లో ఉండే క్లాట్స్ కరిగిపోతాయి. రక్త నాళాల వాపులు సైతం తగ్గుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. రెడ్ వైన్‌ను సేవిస్తుంటే శరీరం ఇన్సులిన్‌ను మరింత సమర్థవంతంగా ఉ పయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి రెడ్ వైన్ ఎంతగానో మేలు చేస్తుంది. రెడ్ వైన్‌లో ఉండే రెస్వెరెట్రాల్ అనే సమ్మేళనం కారణంగా ఈ వైన్ ను సేవిస్తుంటే క్యాన్సర్ కణాలు నాశనం అవుతాయి. ప్రోస్టేట్, బ్రెస్ట్, కోలన్ వంటి క్యాన్సర్లు రాకుండా చూసుకోవచ్చని పరిశోధనలు చెబుతున్నాయి. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. రోగ నిరోధక శక్తి పెరగడంతోపాటు జీర్ణశక్తి మెరుగు పడుతుంది. గ్యాస్, అసిడిటీ, అజీర్తి వంటి సమస్యలు తగ్గుతాయి. కాగా, రెడ్ వైన్‌ను వారంలో 2 సార్లు తాగవ చ్చని, ఒక్కోసారి 150 ఎంఎల్ వరకు సేవించవచ్చని పరిశోధకులు చెబుతున్నారు. ఇలా తాగ డం వల్ల లాభాలే ఉంటాయని అంటున్నారు.

# పరగడుపునే పుదీనా ఆకులను తింటే – ఆ మందుల కంటే పవర్ ఫుల్..!!




పుదీనా. ఒక ప్రత్యేకత స్వభావం కలిగినది. పుదీనా ఎన్నో అద్భుతమైన ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. అనేక మందుల తయారీలో ఉపయోగిస్తారు. పుదీనా ఆకులను రోజూ ఉదయం పరగడుపునే తినడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాని ఆయుర్వేద వైద్యుల మాట. అనేక వ్యాధులను తగ్గించటంలో పుదీనా క్రియాశీలకంగా పని చేస్తుంది. రోజూ ఉదయం పరగడుపునే ఈ పుదీనా ఆకులను తింటే జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. అదే విధంగా జీర్ణ సమస్యలతో పాటు గా మరెన్నో అనారోగ్య సమస్యలకు పరిష్కారం చూపుతుంది. పుదీనా ఆకులు జీర్ణ వ్యవస్థకు ఎంతగానో మేలు చేస్తాయి. రోజూ ఉదయం పరగడుపునే ఈ ఆకు లను తింటే ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది. అలాగే కడుపు ఉబ్బరం, గ్యాస్, కడుపు నొప్పి, వికారం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. పుదీనా ఆకుల్లో యాంటీ మైక్రోబియల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి నోట్లో ఉండే బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. దీంతో నోటి దుర్వాసన తగ్గుతుంది. పుదీనా ఆకులను తినడం వల్ల దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. నోరు ఆరోగ్యంగా ఉంటుంది. పుదీనా ఆకులను ఉ దయం తింటే శరీర మెటబాలిజం మెరుగు పడుతుంది. ఇది క్యాలరీలు ఖర్చయ్యేలా చేస్తుంది. దీంతో కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఖాళీ కడుపుతో ఈ ఆకులను తింటే శరీరం లోని వ్యర్థాలు బయటకు పోయి శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. ముఖ్యంగా లివర్, కిడ్నీలు క్లీన్ అవుతాయి. ఆయా భాగాల పనితీరు మెరుగు పడుతుంది. ఇక, పుదీనాలో ఉండే మెంథాల్ సహజసిద్ధమైన డికంజెస్టెంట్‌గా పనిచేస్తుంది. దీని వల్ల గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. శ్వాసకోశ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. శ్వాస నాళా ల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దగ్గు, జలుబు, ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. పుదీనాను తీసుకోవడం వల్ల దాని వాసనకు, అందులో ఉండే సమ్మేళనాలకు ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. పుదీనాలో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు, రోజ్‌మరినిక్ యాసిడ్, ఫ్లేవనాయిడ్స్, విటమిన్ సి ఉంటాయి. ఇవన్నీ ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గి స్తాయి. పుదీనాలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ ఫ్లామేటరీ సమ్మేళనాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మంలో ఉండే వ్యర్థాలను బయటకు పంపుతాయి. దీని వల్ల మొటిమ లు, మచ్చలు, ఇతర చర్మ సమస్యలు తగ్గిపోతాయి. పుదీనా ఆకులను పరగడుపునే 5 నుంచి 7 నమిలి తినాలి. ఇలా.. పుదీనా ద్వారా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలకు పొందవచ్చు.

# చియా సీడ్స్ తీసుకున్న ఆ తరువాత ఆ పని చేయకపోతే కష్టం



ప్రస్తుతం చియా సీడ్స్ చాలామంది ఆహారంలో ఒక భాగంగా మారాయి. పోషకాల విషయంలో వీటిని సూపర్ ఫుడ్ గా చెప్పుకోవచ్చు. చాలా సులభంగా ఎలాంటి ఆహారంలోనైనా కలుపుకోవచ్చు. గ్రానోలా, స్మూతీస్, పుడ్డింగ్, సలాడ్ డ్రెస్సింగ్, మఫిన్స్, చియా వాటర్ వంటి వాటిలో కూడా వీటిని ఉ పయోగించవచ్చు. చియా గింజలను ప్రతిరోజూ తినడం మంచిదేనా? అనే విషయంపై డైటీషియన్లు ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుక ుందాం. చియా గింజలు అంటే ఏమిటి? చియా సీడ్స్.. ఆస్ట్రేలియా, లాటిన్ అమెరికా, దక్షిణ అమెరికా ప్రాంతాలలో పెరిగే చియా మొక్క నుండి వస్తాయి. చియా సీడ్స్ నీటిని పీల్చుకుని వాటి పరిమాణం కంటే 10 నుండి 12 రెట్లు ఎక్కువగా వ్యాకోచిస్తాయి. వీటి ప్రత్యేకత ఇదే. నీటిలో కరిగే ఫైబర్ అధికంగా ఉ ండటం వల్లే ఈ సీడ్స్ ఇలా వ్యాకోచి స్తాయి.' అందుకే చియా సీడ్స్ మొక్క ల ఆధారిత లేదా పాల పదార్థాలను చిక్కగా చేసి క్రీమీ పుడ్డింగ్‌గా మారుస్తాయి. చియా సీడ్స్ లలోని ఫైబర్ కారణంగానే ఇవి బరువు తగ్గడానికి, మలబద్ధకం నివారణకు సహాయపడతాయి. చియా గింజల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటి? చియా గింజల్లో అనేక ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. ప్రతి పోషకం దాని స్వంత ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. చియా గింజలను ప్రతిరోజూ తినడం సురక్షితమేనా? చియా గింజలను ప్రతిరోజు తినడం సురక్షితమే అయినప్పటికీ, వాటిని తిన్నప్పుడు తగినంత నీరు తాగడం చాలా ముఖ్యం. "ఫైబర్ సాధారణంగా ఆరోగ్యానికి మంచిదే, కానీ ఎక్కువ ఫైబర్ తింటే కొన్నిసార్లు సైడ్ ఎఫెక్ట్స్ వచ్చే అవకాశం ఉంది. దీనివల్ల గ్యాస్, ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయి" అని డాక్టర్ బియాస్ హెచ్చరించారు. "ఎక్కువ ఫైబర్ తీసుకుని తగినంత నీరు తాగకపోతే మలబద్ధకం మరింత తీవ్రమవుతుంది.. అని ఆయన అన్నారు. చియా గింజల్లోని కరిగే ఫైబర్ జీర్ణవ్యవస్థ నుంచి నీటిని గ్రహిస్తుంది. గింజలు కడుపులో వ్యాకోచిస్తాయి. కాబట్టి తగినంత నీరు తాగడం ద్వారా శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉ ంచుకోవాలి. రోజుకు కనీసం 64 నీబీనిఞవబ (8 కప్పులు) నీరు తాగాలని డాక్టర్ బియాస్ సూచిస్తున్నారు. నానబెట్టిన చియా గింజలను ఒక టేబుల్ స్పూన్ కంటే ఎక్కువ తీసుకోకూడదని డైటీషియన్ సాసెడా సూచిస్తున్నారు. ఒకవేళ పొడి చియా గింజలను తింటే ఒక టీస్పూన్ మాత్రమే తీసుకోవాలని ఆమె అన్నారు. ప్రేగు సిండ్రోమ్, డైవర్టికులోసిస్ వంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు చియా గింజలను తీసుకోవడం వల్ల సమస్యలు వచ్చే అవకాశం ఉంది. తగినంత నీటీని తీసుకోవడం వల్ల చియా సీడ్స్ నుంచి ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని అన్నారు. చియా గింజలతో ఏమి తయారు చేయాలి? చియా పుడ్డింగ్, స్మూతీస్ కాకుండా చియా గింజలను ఉపయోగించడానికి మరికొన్ని మార్గాలు ఉన్నాయి. ఎనర్జీ బాల్స్ లేదా గ్రానోలా బార్స్- ఫైబర్, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వుల పరిమాణాన్ని పెంచడానికి మీకు ఇష్టమైన వంటకానికి ఒక టీస్పూన్ చియా గింజలను కలపండి. చియా గింజలను బ్రెడ్‌లో కలిపి కాల్చి, శాండ్‌విచ్‌లు లేదా ఉదయం అల్పాహారంగా తీసుకోవచ్చు. చియా సీడ్ ఫ్లోర్: చియా సీడ్స్ ను పిండిలా చేసి, దానితో చపాతి వంటి వివిధ రకాల వంటలు చేసుకోవచ్చు. క్రంచీ టాపింగ్: సలాడ్లు, పెరుగు, నిమ్మరసం వంటి ద్రవపదార్థల్లో చియా సీడ్స్ ను కలపవచ్చు. ముగింపు చియా గింజలు చాలా మందికి సురక్షితమే అయినప్పటికీ వాటిని తినేటప్పుడు తగినంత నీరు తాగడం చాలా ముఖ్యం. చియా గింజల్లో ఫైబర్ అధికంగా ఉ ంటుంది. దీనివల్ల ఒకేసారి ఎక్కువగా తీసుకుంటే జీర్ణ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంది.






# బాహుబలి విడుదలై పదేళ్లు పూర్తి

## రాజాసాబ్‌లో ప్రభాస్ వింటేజ్ లుక్





పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన క్లాసిక్ మూవీ 'బాహుబలి' మొదటి భాగం విడుదలై పది సంవత్సరాలు పూర్తయింది. ఈ సందర్భంగా అభిమానులే కాకుండా, చిత్ర బృందమంతా పాత జ్ఞాపకాల్లోకి వెళ్ళిపోయారు. అదే సమయంలో ప్రభాస్ మరోసారి వార్తల్లోకి ఎక్కాడు. అది కూడా ఈసారి తన స్టైలిష్ లుక్ తో. ప్రస్తుతం ప్రభాస్, డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'ది రాజా సాబ్' షూటింగ్ లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాతో మొదటి నుంచి సంబంధం ఉన్న మాస్ ప్రొడ్యూసర్ ఎస్.కె.ఎన్ తాజాగా సెట్స్ నుంచి ఓ ఫోటోను షేర్ చేయగా, అది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఫోటోలో ప్రభాస్ కనిపించిన విధానం అభిమానుల మన్ననలు పొందుతోంది. స్టైలిష్ గా ఓ వింటేజ్ లుక్‌లో – ఓపెన్ షర్ట్, కూల్ గ్లాసెస్, లైట్ బీట్ క్రాఫ్ట్ లుక్ లో కనిపించిన ప్రభాస్ యూత్‌ఫుల్ ఎనర్జీకి ప్రతీకగా నిలిచాడు. చాలాకాలం తర్వాత ప్రభాస్‌ను ఇలాంటి మాస్ క్లాస్ లుక్‌లో చూసిన అభిమానులు తెగ సంబరపడిపోతున్నారు. ఇదే సందర్భంగా ఎస్‌కెఎన్ చేసిన వ్యాఖ్యలు కూడా ఫ్యాన్స్‌ను ఉత్సాహపరిచాయి. 'ఇది కేవలం ఓ బర్త్‌డే మూమెంట్ మాత్రమే కాదు, రాబోయే విజయం కోసం మొదటి సూచన కూడా..! ప్రస్తుతం జరుగుతున్న షూటింగ్ సన్నివేశాలు మెస్మరైజ్ చేస్తాయనడం గ్యారంటీ–' అంటూ తెలిపాడు. బాహుబలి పదేళ్లు పూర్తి చేసుకున్న స్పెషల్ రోజున ఇలా ప్రభాస్ నుంచి వచ్చిన తాజా లుక్ అభిమానులకు డబుల్ ట్రీట్ ఇచ్చిందని చెప్పొచ్చు.



# 'కొత్తపల్లిలో ఒకప్పుడు' ట్రైలర్ విడుదల

'కేరాఫ్ కంచరపాలెం', 'ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య' బాంటి విజయవంతమైన చిత్రాలతో ప్రేక్షకుల్ని మెప్పించిన నిర్మాత ప్రవీణ పరుచూరి.. ఇప్పుడు 'కొత్తపల్లిలో ఒకప్పుడు' అనే సినిమాతో, దర్శకురాలిగా, పరిచయం అవుతున్నారు. రవీంద్ర విజయ్ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రానికి రానా నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా జులై 18న ఇది విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా చిత్రబృందం –ట్రైలర్ విడుదల చేసింది. ఇది ఊహించని ట్విస్ట్ లతో.. నాన్ స్టాప్ కామెడితో ఆకట్టుకుంది. ఇందులో రామకృష్ణ అనే యువకుడు ఒక చిన్న పట్టణంలో డ్యాన్స్ స్టూడియో నడుపుతుంటాడు. అతను సావిత్రిని ప్రేమిస్తుంటాడు, ఆమె కూడా అతని భావాలకు స్పందిస్తున్నట్లు– కనిపిస్తుంది. ఓ రోజు సావిత్రి అతన్ని గడ్డివాము వద్ద కలవమని అడుగుతుంది. ఆనందంగా వెళ్లిన రామకృష్ణ జీవితంలో అప్పటి నుంచి భారీ మలుపు తిరుగుతుంది. ఇది కేవలం ప్రేమకథ మాత్రమే కాకుండా, ఒక అనూహ్యమైన మిస్టరీ, దైవిక సంబంధాల నడుమ నడిచే కథ గా మారుతుంది. ఇక మనోజ్ చంద్ర, మోనికా ప్రధాన పాత్రల్లో నటిస్తూ తమ పాత్రలకు స్వచ్ఛమైన అమాయకత్వాన్ని తీసుకొచ్చారు. రవీంద్ర విజయ్ కూడా తన పాత్ర ద్వారా బలమైన ప్రభావాన్ని చూపిస్తున్నారు. మొత్తానికి 'కొత్తపల్లిలో ఒకప్పుడు' ట్రైలర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించడంలో సఫలమైంది. ఈ సినిమా జులై 18 న విడుదలకు సిద్ధమవుతుంది. రొటీన్ ప్రేమ కథలకు భిన్నంగా మలచిన ఈ గ్రామీణ డ్రామా ప్రేక్షకులకు ఓ కొత్త అనుభూతిని ఇచ్చే అవకాశం ఉంది.




# రామయణంలో బిగ్ బి అమితాబ్ వాయిస్ ?

ప్రతిష్ఠాత్మకంగా రానున్న 'రామాయణ' సినిమాకు సంబంధించిన వీడియో ఇటీవల విడుదలైన విషయం తెలిసిందే. ఇందులో నటీనటుల వివరాలు ప్రకటించిన దగ్గరనుంచి సినీ ప్రముఖులు వారి అభిప్రాయాలను తెలుపుతున్నారు. మరోవైపు, ఈ భారీ ప్రాజెక్టులో బాలీవుడ్ అగ్ర నటుడు అమితాబ్ బచ్చన్ కూడా భాగమైనట్లు– తెలుస్తోంది. దీనిపై కథనాలు వెలువడుతున్నాయి. ఇటీవల రూపొందిన 'కల్కి 2998 ఏడీ'లో అశ్వత్థామ పాత్రలో అద్భుతమైన నటనతో ఆశ్చర్యపరిచారు బిగ్ బీ. ఇప్పుడాయన 'రామాయణ'లోనూ భాగం కానున్నట్లు– సమాచారం. ఇందులో జటాయువు పాత్రకు అమితాబ్ వాయిస్‌ఓవర్ ఇవ్వనున్నట్లు– టాక్ వినిపిస్తోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇందులో రావణుడి పాత్రలో యశ్ కనిపించనున్నారు. దీనిపై బాలీవుడ్ నటు–డు, చిత్ర నిర్మాత రాజ్ బి శెట్టి తన అభిప్రాయాన్ని తెలిపారు. యశ్ ఎంపికపై రాజ్ తన ఇన్‌స్టాలో స్పందించారు. మొదటిసారి ఒక విలన్‌ను కూడా అందరూ మెచ్చుకుంటు–న్నారని అన్నారు. యశ్ ఆ పాత్రలో వందశాతం న్యాయం చేస్తారని తెలిపారు. మనమంతా అతడి కోసం ఎదురుచూడాలని పోస్ట్ పెట్టారు. దీనిపై యశ్ స్పందించారు. 'ధన్యవాదాలు సర్. రామాయణం.. అన్ని భావాలకు అతీతమైన కావ్యం' అని రిప్లై పెట్టారు. ఈ సినిమాలో రాముడి పాత్రలో రణ్‌బీర్ కనిపించనున్న విషయం తెలిసిందే. తాజాగా దీని గ్లింప్స్ విడుదలైన నేపథ్యంలో రణ్‌బీర్ ఎంపికపై గతంలో ఈ సినిమా క్యాస్టింగ్ డైరెక్టర్ ముఖేశ్ చేసిన వ్యాఖ్యలు మరోసారి వైరల్‌గా మారాయి. 'రాముడి పాత్ర పోషించాల్సినవారికి ఉండాల్సిన ప్రధాన లక్షణం ప్రశాంతత. రణ్‌బీర్ ఎప్పుడూ ప్రశాంతంగా ఉంటారు. అందుకే నితేశ్ తివారీ అందరికంటే అతడిని ముందుగా ఎంపిక చేశారు. రాముడిగా రణ్‌బీర్ ఎంపిక సరైనదని సినిమా చూశాక ప్రేక్షకులకు కచ్చితంగా అర్థమవుతుంది. నటనలో ఆయనతో ఎవరూ పోటీ– పడలేరు. సినిమా జయాపజయాలతో సంబంధం లేకుండా ఎప్పుడూ ఒకేలా ఉంటాడు' అంటూ రణ్‌బీర్‌పై ముఖేశ్ ప్రశంసలు కురిపించారు. ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్, సీతగా సాయిపల్లవి, రావణుడిగా యశ్ కనిపించనున్నారు. రావణుడి సతీమణి మండోదరి పాత్రలో కాజల్ నటించే అవకాశం ఉందని సమాచారం. రెండు భాగాలుగా ఇది రానుంది. మొదటి పార్ట్ 2026 దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానుంది. సుమారు రూ.1600 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ సినిమా సిద్ధమవుతున్నట్లు ప్రచారం సాగుతోంది.






# కార్తీ కొత్త సినిమా మార్షల్

తమిళ హీరో కార్తీ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజిగా ఉన్నాడు. విభిన్న కథలతో సినిమాలు చేస్తూ తనకంటూ సెపరేట్ గుర్తింపు తెచ్చుకున్నాడు. అటు తమిళ్ తో పాటు ఇటు తెలుగులోను కార్తీ సినిమాలకు మంచి డిమాండ్ ఉంది. కార్తీ నటించిన యుగానికి ఒక్కడు, ఖైదీ, ఊపిరి, ఆవారా, ఖాకి, సర్దార్ వంటి సినిమాలు బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచాయి. కార్తీ సినిమా అంటే మినిమం గ్యారెంటీ– అనే అభిప్రాయం సినిమా ప్రేక్షకుల్లో ఉంది. ప్రస్తుతం సర్దార్ కు సీక్వేల్ సర్దార్ 2 తో పాటు– మరో సూపర్ హిట్ ఖైదీ కి సీక్వెల్ ఖైది 2లో నటిస్తున్నాడు కార్తీ. ఇక ఇప్పుడు మరో సినిమా చేస్తున్నాడు. కార్తీ కెరీర్ లో 29వ సినిమాగా వస్తున్న ఈ సినిమాకు 'మార్షల్' అనే టైటిల్ ను ఫిక్స్ చేస్తూ అఫీషియల్ పోస్టర్ ను రిలీజ్ చేసారు మేకర్స్. నేడు చెన్నైలో పూజా కార్యక్రమాలతో మొదలైన ఈ సినిమాకు కోలీవుడ్ సూపర్ హిట్ సినిమా తనక్కారన్ డైరెక్ట్ చేసిన యంగ్ దర్శకుడు 'తమిళ' దర్శకత్వం వహిస్తున్నాడు. యంగ్ సెన్సషన్ సాయి అభ్యంకర్ మ్యూజిక్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా భారీ బడ్జెట్‌తో నిర్మించాలని ఎ÷–లాన్ చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమా కథ రామేశ్వరం నేపథ్యంలో సాగుతుండడం మెజారిటి పోర్షన్ సముద్రం లొకేషన్స్ షూట్ చేయాల్సి ఉందట. అత్యంత భారీ బడ్జెట్ పై తెరకెక్కుతున్న మార్షల్ సినిమాను డ్రీమ్ వారియర్ పిచర్స్ బ్యానర్ పై ప్రకాష్ బాబు, ఎస్ ఆర్ ప్రభు నిర్మిస్తున్నారు.



# విజయ్ సేతుపతి..మూవీ తెలుగులో సార్ మేడమ్




మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి, నేషనల్ అవార్డు విన్నర్ నటి నిత్యా మీనన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'తలైవన్ తలైవి'. ఈ సినిమాకు పాండిరాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. టీజీ త్యాగరాజన్ సమర్పణలో సత్య జ్యోతి ఫిలిమ్స్ బ్యానర్‌పై సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా జూలై 25న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ఇప్పటికే తమిళంలో టీజర్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ఈ సినిమాను తెలుగులో సార్‌మేడమ్ పేరుతో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా టైటిల్ టీజర్‌ను విడుదల చేశారు. ఫుడ్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతున్నట్లు– తెలుస్తుంది.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**